తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463



# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 275 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 17 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏపికి ప్రత్యేక హెూదా

**తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



## పీసీసీ చీఫ్ పదవిపై కీలక వ్యాఖ్యలు చేసిన షర్మిల

**పదవిపై స్పందిస్తూ షర్మిల ట్వీట్**



## ఎంసెట్ పేరును మార్చే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం

**టీఎస్ఈఏపీ సెట్ లేదా టీఎస్ఈఏ సెట్‌గా ప్రతిపాదించినట్లు సమాచారం**



## గుండె పోటుకు గురైన సీపీఎం రాష్ట్ర నేత తమ్మినేని

**లంగ్స్ ఇన్ఫెక్షన్‌తో మైల్డ్ హార్ట్ స్ట్రోక్ లక్షణాలను గుర్తించిన వైద్యులు**

**మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు రిఫర్**






# దళితబంధు కొనసాగిస్తారా.. లేదా..!

కాంగ్రెస్ ప్రభుత్వం లబ్దిదారుల అకౌంట్‌లను ఫ్రీజ్ చేసింది

ఫ్రీజ్ అకౌంట్లను ఆన్ ఫ్రీజ్ చేయాలని కడియం డిమాండ్



తెలంగాణ బ్యూరో, జనవరి 16 (తీన్మార్ న్యూస్): షెడ్యూల్ కులాల వర్గీకరణ గురించి మాదిగ దండోరా గత 30 ఏండ్లుగా పోరాటం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హనుమకొండ జిల్లా హరిత హెూటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు కడియం. అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశాం, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రపతి ఆమోదంతో వర్గీకరణ

మిగతా 2 లో

## పశుసంవర్ధక శాఖలో ఫైళ్ల మాయంపై ప్రభుత్వం సీరియస్

**అక్రమాలకు సంబంధించి శాఖపై ఓ కేసు, ఫైళ్ల మాయంపై మరో కేసు**

**గొర్రెల పంపిణీలో అక్రమాలు జరిగాయని గతంలో ఆరోపణలు**



2లో..



## సమ్మెపై లారీ డ్రైవర్లు పునరాలోచించాలని మంత్రి పొన్నం విజ్ఞప్తి

- సమ్మె కారణంగా ప్రజలు ఇబ్బందులు పడే అవకాశముంది
- హిట్ అండ్ రన్ అమలుకు ముందే డ్రైవర్లు, లారీ యజమానులతో చర్చిస్తాం
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం

వివరాలు 2 లో..

## వస్త్ర పరిశ్రమపై సంక్షోభ వార్తలకుస్పందించిన కేటీఆర్

**వార్తలకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్ లను ట్విటర్ ఖాతాలో షేర్**

**అభివృద్ధితో పాటు తమ కార్యకలాపాలు విస్తరించాలి : కేటీఆర్**



# క్లీన్ స్వీప్‌పై కన్ను

## నేడు భారత్, అఫ్గానిస్థాన్ మూడో టీ20 రాత్రి 7 నుంచి..




**పొట్టి ప్రపంచకప్‌నకు ముందు టీమ్ ఇండియా తమ చివరి అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది. సంపూర్ణ ఆధిపత్యంతో అఫ్గాన్‌పై ఇప్పటికే సిరీస్ గెలిచిన రోహిత్ సేన.. క్లీన్‌స్వీప్ లక్ష్యంగా బరిలోకి దిగనుంది. దూబే, జైస్వాల్, రింకూ దంచికొడుతుండగా.. రోహిత్ మెరుపుల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు!**

బెంగళూరు: ఇప్పటికే అఫ్గానిస్థాన్‌పై పొట్టి సిరీస్ కైవసం చేసుకున్న భారత జట్టు.. ఇక క్లీన్‌స్వీప్‌పై కన్నేసింది. ఈ ఏడాది జరగనున్న టీ20 ప్రపంచకప్‌నకు ముందు టీమ్ఇండియా చివరి అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి రెండు మ్యాచ్‌లు నెగ్గిన రోహిత్ సేన బుధవారం అఫ్గాన్‌తో ఆఖరి పోరులో అమీతుమీ తేల్చుకోనుంది. పొట్టి ఫార్మాట్‌లో యువ ఆటగాళ్లకు విరివిగా అవకాశాలివ్వగా.. వాళ్లు వాటిని రెండు చేతులతో ఒడిసి పట్టుకున్నారు.
శివమ్ దూబే, జితేశ్ శర్మ, యశస్వి జైస్వాల్, రింకూ సింగ్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ గత రెండు మ్యాచ్‌ల్లో రాణించగా.. సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కూడా మంచి టచ్‌లో కనిపిస్తున్నాడు. ఎటొచ్చి కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ తీరే టీమ్ మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతున్నది. ఎప్పుడూ లేని విధంగా హిట్‌మ్యాన్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ కావడం అతడిపై ఒత్తిడి పెంచుతుందనడంలో సందేహం లేదు.
వరల్డ్‌కప్ జట్టులో చోటు కోసం ఎదురుచూస్తున్న ఆటగాళ్లకు ఈ మ్యాచ్ అనంతరం ఇక ఐపీఎల్ మాత్రమే అందుబాటులో ఉంది. గత మ్యాచ్‌లో ఆడిన జట్టునే బరిలోకి దింపుతారా లేక.. రిజర్వ్ బెంచ్‌ను పరీక్షిస్తారా చూడాలి. మరోవైపు స్పిన్ ఆయుధంగా బరిలోకి దిగిన అఫ్గాన్.. భారత జట్టుకు సరైన పోటీనివ్వలేకపోయింది. మరి ఆఖరి పోరులోనైనా కాబూలీలు సత్తాచాటుతారా చూడాలి.

## సమ్మెపై లారీ డ్రైవర్లు పునరాలోచించాలని మంత్రి పొన్నం విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 16 (తీన్మార్ న్యూస్): హిట్ అండ్ రన్‌కి సంబంధించిన సెక్షన్‌ను ఇప్పట్లో అమలు చేయబోమని కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా ప్రకటించారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. భవిష్యత్‌లో అమలు చేయాల్సి వస్తే డ్రైవర్లు, లారీ యజమానులతో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామని అజయ్ భల్లా ఇప్పటికే హామీ ఇచ్చారని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొన్ని గుర్తింపులేని సంఘాలు బుధవారం నుంచి సమ్మె చేయాలని భావిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. సమ్మె నిర్ణయాన్ని గుర్తింపు పొందిన సంఘాలతో పాటు మెజారిటీ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. కొత్త చట్టం రాష్ట్ర పరిధిలోనిది కాదని, కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిదని పొన్నం తెలిపారు. సమ్మె కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడే అవకాశముందని, ఈ నిర్ణయంపై లారీ డ్రైవర్లు పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు.

## పశుసంవర్ధక శాఖలో ఫైళ్ల మాయంపై ప్రభుత్వం సీరియస్

హైదరాబాద్, జనవరి 16 (తీన్మార్ న్యూస్): నాంపల్లి పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఫైళ్ల మాయంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గొర్రెల పంపకానికి సంబంధించి అక్రమాలకు సంబంధించి పశుసంవర్ధక శాఖపై ఓ కేసు, పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఫైళ్ల మాయంపై మరో కేసు నమోదయ్యాయి. ఈ కేసులను ఇప్పుడు ఏసీబీకి బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గొర్రెల పంపిణీ వ్యవహారంలో అక్రమాలు జరిగాయని అధికారులపై గతంలో ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి గచ్చిబౌలిలో కేసు నమోదయింది. గొర్రెల పంపిణీలో అక్రమాలపై ఇప్పటికే రెండు కేసులు నమోదయ్యాయి. గొర్రెల పంపిణీపై ఏడుకొండలు అనే రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిసెంబర్ 26న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. ఓ చోట 133 గొర్రెల యూనిట్లను పంపిణీ చేయగా 18 మంది రైతులకు పశుసంవర్ధక శాఖ చెల్లింపులు జరపలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారులు బినామీ అకౌంట్ నెంబర్లకు నగదు బదిలీ చేశారని కూడా ఆరోపణలు రావడంతో 406, 409, 420 ఐపీసీ సెక్షన్ల కింద గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఫైల్స్ మాయమైనట్లు అప్పట్లో వార్తలు రాగా.. సనత్‌నగర్ ఎమ్మెల్యే, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ %యాణ% కళ్యాణ్ కుమార్ ఖండించారు. కొత్త సచివాలయం అందుబాటులోకి వచ్చిన తర్వాత కార్యాలయాన్ని మార్చామని కళ్యాణ్ తెలిపారు. ప్రభుత్వ మార్పిడి ఫర్నిచర్, ఇతర సామగ్రిని సెక్యూరిటీకి అప్పగించే ప్రక్రియలో భాగంగానే మాసాబ్ ట్యాంక్ కార్యాలయానికి తన సిబ్బందితో వెళ్లినట్లు స్పష్టం చేశారు. శాఖాపరమైన ఫైళ్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్ కార్యాలయంలలోనే ఉంటాయని కళ్యాణ్ వివరించారు.

## వస్త్ర పరిశ్రమపై సంక్షోభ వార్తలకు స్పందించిన కేటీఆర్

తెలంగాణ బ్యూరో, జనవరి 16 (తీన్మార్ న్యూస్): సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై వస్తున్న సంక్షోభ వార్తలకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్ లను కేటీఆర్ తన ట్విటర్ ఖాతాలో షేర్ చేశారు. గత పది సంవత్సరాల్లో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఎంతగానో అభివృద్ధి చెందిందని అన్నారు. ఎంతో నైపుణ్యం కలిగిన పవర్లూమ్ నేతన్నలు, అభివృద్ధి చెందడమే కాకుండా తమ కార్యకలాపాలను విస్తరించారని కేటీఆర్ గుర్తు చేశారు. గత పదేండ్లలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఎంతో అభివృద్ధి చెందింది. ఎంతో నైపుణ్యం కలిగిన పవర్లూమ్ నేతన్నలు అభివృద్ధితో పాటు తమ కార్యకలాపాలు విస్తరించారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సహకారమే ఇందుకు ప్రధాన కారణం. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పవర్లూమ్ వస్త్ర పరిశ్రమకు అండగా నిలవాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన వివిధ కార్యక్రమాలను కొనసాగిస్తూనే, వస్త్ర పరిశ్రమ బలోపేతానికి చర్యలు తీసుకోవాలి. వస్త్ర పరిశ్రమకు సంబంధించి 15 రోజులుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి వెళుందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రారంభించిన వివిధ కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఈ పరిశ్రమ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు. ప్రభుత్వ సహకారం ఉంటే తమిళనాడులోఉన్న తిరుపూర్ వస్త్ర పరిశ్రమ తో సమానంగా పోటీ పడగలిగే అవకాశాలు ఈ రంగానికి ఉన్నాయని కేటీఆర్ అన్నారు. అయితే ఈ రంగానికి సంబంధించి గత 15 రోజులుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే ఈ పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలోకి వెళ్తుందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లకుండా చూడాలని కేటీఆర్ కోరారు. ప్రభుత్వ సహకారం ఉంటే తమిళనాడులో ఉన్న తిరుపూర్ వస్త్ర పరిశ్రమతో సమానంగా పోటీ పడగలిగే అవకాశాలు ఈ రంగానికి ఉన్నాయన్నారు. అయితే ఈ రంగానికి సంబంధించి గత 15 రోజులుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే ఈ పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలోకి వెళుతుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

## దళిత బంధును కొనసాగిస్తారా.. లేదా

మొదటి పేజీ తరువాయి

ఆమోదం పొందింది. సుప్రీంకోర్టు జనవరి 17 నుండి వర్గీకరణ కేసు వాదనలు చేయాల్సి ఉంది, కానీ కొన్ని కారణాలతో వాదన వాయిదా పడింది. నేను వర్గీకరణను ఏకీభవిస్తున్న, ఎస్సీ వర్గీకరణ బీజేపీ పార్టీ అమలు చేస్తుందని నమ్మకం లేదన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే ఆర్డినెన్స్ తీసుకురావాలి. బీజేపీ ప్రాతిపదికన రిజర్వేషన్ అడగడం సమంజసం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది.ల్, కాబట్టి తక్షణమే సుప్రీంకోర్టులో అఫిడవిట్ ఫైల్ చేయాలి. మంచి అడ్వకేట్ ను పెట్టి బలంగా వాదించాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ దళితులు ఆర్థికంగా ఎదగాలని దళిత బంధు పథకం అమలు చేశారని తెలిపారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గంలో 1100 మంది దళిత బంధు లబ్దిదారులను ఎంపిక చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లబ్దిదారుల అకౌంట్ లను ఫ్రీజ్ చేసింది. ఫ్రీజ్ చేసిన అకౌంట్లను వెంటనే అన్ ఫ్రీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి లబ్దిదారునికి 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిందన్న ఎమ్మెల్యే కడియం..దళిత బంధును కాంగ్రెస్ కొనసాగిస్తుందా.. అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని కొనసాగిస్తుందో లేదో చెప్పాలన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏపికి ప్రత్యేక హోదా

తెలంగాణ బ్యూరో, జనవరి 16 (తీన్మార్ న్యూస్): కేంద్రంలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చేందుకు అధిష్టానం సిద్ధంగా ఉందని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇవాళ ఆయన తిరుమల శ్రీవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీలో పీసీసీ పగ్గాలు షర్మిలకు అప్పగించడం పట్ల ఆ పార్టీ వైఖరి ఎలా ఉంటుందని అడిగిన ప్రశ్నకు ఆయన స్పందించారు. ఆ రోజు అన్నదమ్ముల్లా తెలంగాణ, ఏపీ మధ్య రాష్ట్ర విభజన అనివార్యమైందని అన్నారు. ఆనాడు ఏపీకి అవసరమైన హామీలను కాంగ్రెస్ అదిష్టానం ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే అందుకు సంబంధించి అప్పుడున్న నాయకులంతా ప్రతిపాదనకు ఒప్పుకున్నారని తెలిపారు. తాము ఇప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్నామని, కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏపీకి అన్ని అంశాలైన, అది అభివృద్ధి కావచ్చు, హక్కులు కావచ్చు ఏదైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అందులో కాంగ్రెస్ పార్టీ వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. అదేవిధంగా తెలంగాణలోని దేవాలయాలకు టీటీడీ నుంచి నిధులు ఇవ్వాలని కోరుతూ.. సంస్థ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ వినతిపత్రం అందజేశారు. దేవాలయాల నిర్మాణాలకు తాము కూడా తెలంగాణ ప్రభుత్వం తరపున కాంట్రిబ్యూషన్, భూమిని కూడా ఇస్తామని మంత్రి తెలిపారు. హుస్నాబాద్‌లో కూడా వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలని, దేవాలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.

## పీసీసీ చీఫ్ పదవిపై కీలక వ్యాఖ్యలు చేసిన షర్మిల

తెలంగాణ బ్యూరో, జనవరి 16 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ షర్మిలకు అధిష్టానం ఏపీ పీసీసీ పగ్గాలు అప్పగించింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. గత పీసీసీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు సోమవారం పదవికి రాజీనామా చేయగా అనుకున్నట్టుగానే షర్మిలకు ఆ బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది కాంగ్రెస్ అధిష్టానం. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని చెప్పిన కాంగ్రెస్. గిడుగు రుద్రరాజును కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించింది. ఏపీ కాంగ్రెస్ చీఫ్ గా నియమిస్తూ కాంగ్రెస్ హైకమాండ్ ప్రకటనపై షర్మిల స్పందించారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని అప్పగించడం ద్వారా నాపై నమ్మకం ఉంచిన ఖర్గేకి, సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, కేసీ వేణుగోపాల్ కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం అందించేలా పూర్తి నిబద్ధతతో, చిత్తశుద్ధితో, విధేయతతో పనిచేస్తానని హామీ ఇస్తున్నాను. ఈ సందర్భంగా నేను మాణీకం ఠాగూర్ కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ సైనికుడితో కలిసి చేయి చేయి కలిపి పనిచేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. మాజీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, రాష్ట్రంలోని ఇతర కాంగ్రెస్ నేతలందరి మద్దతును కోరుకుంటున్నాను. వారందరి సహకారంతో నిర్దేశిత లక్ష్యాలను అందుకునేలా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తాను అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

## ఎంసెట్ పేరును మార్చే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, జనవరి 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ సీట్ల ప్రవేశాల కోసం నిర్వహిస్తోన్న ఎంసెట్ ప్రవేశపరీక్ష పేరును మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత 2017 ఎంసెట్‌లో మార్పులు చేశారు. అప్పటి వరకూ ఇంజనీరింగ్, మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు ఎంసెట్ ఒకే పరీక్ష నిర్వహిస్తూ వచ్చింది. అయితే 2017లో మెడికల్ సీట్ల భర్తీని తొలగించి, ఎంబీబీఎస్, ఇతర వైద్యకోర్సులను నీట్ ద్వారా భర్తీ చేస్తోంది. అయితే ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు మాత్రమే ఎంసెట్ నిర్వహిస్తోన్నా, అప్పటి నుంచి ఎంసెట్ పేరులో మెడికల్ అనే పదం అలాగే కొనసాగుతోంది. దాన్ని తొలగించాలని తాజాగా ప్రభుత్వ స్థాయిలో చర్చ జరిగింది. మెడికల్ పేరును తొలగించాలని కోరుతూ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది కూడా. ఎంసెట్ (%జూావీజజు%)లో ఎం (%వీ%) అక్షరాన్ని తొలగించి, టీఎస్ఈఏపీ సెట్ లేదా టీఎస్ఈఏ సెట్‌గా పేరు మార్చాలని ప్రతిపాదించినట్లు సమాచారం. ఇందులో %ూ% అనే అక్షరానికి ఫార్మసీ అని అర్థం. బీఫార్మసీ సీట్లను ఎంసెట్ ద్వారానే భర్తీ చేస్తున్నందున పీ అక్షరాన్ని పొందుపరిచినట్లు తెలుస్తోంది. ఈ రెండు పేర్లలో ఒకదాన్ని ఫైనలైజ్ చేసి త్వరలోనే ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

## గుండె పోటుకు గురైన సీపీఎం రాష్ట్ర నేత తమ్మినేని వీరభద్రం

హైదరాబాద్, జనవరి 16 (తీన్మార్ న్యూస్): సీపీఎం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గుండె పోటుకు గురయ్యారు. దీంతో, మెరుగైన వైద్యం కోసం తమ్మినేనిని కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్ ప్రయివేట్ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. గతంలోనే కూడా ఇలానే జరగడంతో తమ్మినేనికి స్టంట్ కూడా పడింది. సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం గుండె పోటు కారణంగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తన స్వగ్రామం తెల్దారపల్లిలో ఉన్న సమయంలోనే తమ్మినేని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో, ఆయనను వెంటనే ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో లంగ్స్ ఇన్ఫెక్షన్‌తో పాటు మైల్డ్ హార్ట్ స్ట్రోక్ లక్షణాలను వైద్యులు గుర్తించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. ఈ నేపథ్యంలో అంబులెన్స్‌లో తమ్మినేనిని గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా గతంలో తమ్మినేనికి స్ట్రోక్ వచ్చిన నేపథ్యంలో అప్పుడు ఆయనకు వైద్యులు స్టంట్ వేశారు. తాజాగా మరోసారి మైల్డ్ స్ట్రోక్ రావడంతో పరిస్థితి కొంచెం విషమంగా మారింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# బిల్కిస్ బానో కేసులో 'సుప్రీం' తీర్పు

మొత్తం దేశ ప్రజలు ఒక వంక అయోధ్యలో భవ్యమైన రామ మందిరంలో శ్రీరాముడి విగ్రహ 'ప్రాణ ప్రతిష్ట' సంబరాలలో తేలియాడుతున్న సమయంలో బిల్కిస్ బానో కేసులో 11 మంది దోషుల శిక్షా కాలాన్ని తగ్గిస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న చట్ట విరుద్ధమైన నిర్ణయాన్ని రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఒక విధమైన గగుర్పాటుకు గురి చేస్తుంది. ఇప్పటి వరకు నిందితులను కాపాడేందుకు అసాధారణమైన అధికార బలాన్ని ఉపయోగించుకొని ప్రయత్నాలు చేస్తున్న వారికి తీవ్రమైన భంగపాటు అని చెప్పవచ్చు. శ్రీరాముడు అంటేనే మనకు 'ఏకపత్నీవ్రతుడు' గుర్తుకు వస్తారు. నైతిక విలువలకు అంతకన్నా మరో సజీవ ఉదాహరణ మనముందుండదు. అటువంటి యుగ పురుషుడిని స్మరించు కొంటున్న సమయంలో ఒక నిస్పృహ మహిళ న్యాయం కోసం రెండు దశాబ్దాలకు పైగా న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడడం, బలమైన శక్తులు ఆమెకు వ్యతిరేకంగా పని చేస్తుండడం మొత్తం జాతికి ఓ విధమైన సిగ్గుచేటైన విషయం. కండబలం, ధనబలం ముందు వ్యవస్థలు సాగిలపడుతున్న సమయంలో న్యాయం కోసం సాధారణ ప్రజలకు దిక్కుతోచని స్థితిలో చీకట్లో చిరుదీపం మాదిరిగా సుప్రీం కోర్టు తీర్పు ఆ మహిళకు ఆసరాగా నిలబడినదని చెప్పవచ్చు. న్యాయస్థానాలు బలహీనులకు న్యాయం అందించడం కోసమే అని చెబుతున్నా ఆచరణలో చాలా తక్కువ సందర్భాలలో మాత్రమే సామాన్యులు న్యాయస్థానం ద్వారా న్యాయం పొందగలుగుతున్నారు. 2002 గుజరాత్ మారణ హెూమం సమయంలో అయిదు నెలల గర్భవతి అయిన బిల్కిస్ బానోపైన, ఆమె కుటుంబ సభ్యులపైన సామూహిక అత్యాచారానికి పాల్పడడం, మూడేళ్ళ ఆమె కుమార్తెతో సహా 14 మందిని మూకుమ్మడిగా చంపేసిన కేసు రెండు దశాబ్దాలుగా కలకలం రేపుతూనే ఉంది. రాజకీయంగా, సామాజికంగా బలమైన వర్గాలు ఈ కేసును కప్పిపుచ్చేందుకు ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయితే సుప్రీం కోర్టు జోక్యంతోనే మొదటి నుండి బాధితురాలికి ఉపశమనం కలిగించే ప్రయత్నం జరుగుతూ వస్తున్నది. మొదటగా సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని ఆంధ్రప్రదేశ్ పోలీస్ క్యాడర్‌కు చెందిన అప్పటి సిబిఐ జాయింట్ డైరెక్టర్ వివేక్ దూబే నేతృత్వంలో ఏర్పర్చిన సిట్ అత్యంత సాహసోపేతంగా, నిజాయితీతో వ్యవహరించి బాధితులను చట్టం ముందుకు తీసుకు రాగలిగింది. బాధితురాలి భయపడుతున్న వాతావరణంలో వారిలో ఆత్మవిశ్వాసం కలిగించి కేసు దర్యాప్తును ముందుకు తీసుకు వెళ్లడం అంత తేలికైన వ్యవహారం కాబోదు. వివేక్ దూబే బృందం నిర్భయంతో ఎటువంటి వత్తిడులకు లొంగకుండా నిజాయితీతో వ్యవహరించిన కారణంగానే 11 మంది బాధితులకు జీవిత శిక్షపడింది. అయితే, ఎటువంటి సంశయం లేకుండా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ముందు దోషులకు ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదిస్తూ, శిక్షా కాలాన్ని తగ్గించి ముందస్తుగానే విడుదల చేసింది. 2022 ఆగస్టులో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దోషులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేయడంపై అప్పట్లో పెద్ద యెత్తున విమర్శలు వచ్చాయి. జైలు నుండి విడుదల సందర్భంగా వారేదో 'ఘనకార్యం' సాధించి వస్తున్నట్లు వారికి లభించిన స్వాగత సత్కారాలు మొత్తం సభ్య సమాజాన్ని విస్మయానికి గురిచేశాయి. బాధితురాలు ధైర్యం చేసి సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో ఇప్పుడు ఈ సంచలన తీర్పు వెలువడింది. ఒక వంక దేశంలో మహిళలకు సొంత ఇళ్లలో, వారు పని చేసే చోటనే భద్రత కరువవుతోందని, వారిపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆందోళన చెందుతున్న సమయంలో దారుణమైన అకృత్యాలకు పాల్పడిన వారికి మద్దతుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడటం, వారిని కాపాడేందుకు అత్యున్నత న్యాయవాదులను రంగంలోకి దింపడం సిగ్గుచేటైన అంశం. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు నిత్యం మహిళల పట్ల సానుభూతి ఒలకబోస్తూ, వారి రక్షణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాజకీయ వేత్తలకు, పాలకులకు చెంపపెట్టు కాగలదని ఆశిద్దాము. శిక్ష తగ్గింపు ఆదేశాలను సమర్థించుకోవడానికి వాస్తవాలను అందజేయడంలో గుజరాత్ ప్రభుత్వం మోసానికి పాల్పడిందని ధర్మాసనం పేర్కొనడం ఒక విధంగా ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభిశంసించడమే కాగలదు. నేరస్థులు మోసం చేసి శిక్షను తప్పించుకున్నట్టయితే, సమాజంలో శాంతి, భద్రతలు మిథ్యగా మారిపోతాయని సుప్రీం కోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదం ప్రాతిపదికనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు గుజరాత్ ప్రభుత్వం చెప్పిన విషయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లైతే ఈ పాపంలో కేంద్ర ప్రభుత్వానికి కూడా సమాన వాటా ఉన్నట్లేనని సుప్రీం కోర్టు పేర్కొనడం గమనార్హం. ప్రభుత్వాలనేవి రాజ్యాంగబద్ధమైన సంస్థలు. ప్రభుత్వాలు తమ అధికార పరిధులను, చట్టాన్ని, న్యాయ వ్యవస్థను ఉల్లంఘించేలా వ్యవహరించినట్లైతే, అది మన ప్రజాస్వామ్య ఉనికినే ప్రమాదంలో పడేస్తుందని గమనించాలి. సుప్రీం కోర్టు తీర్పు పట్ల దేశం అంతటా హర్షామోదాలు వ్యక్తం అవుతూ ఉంటే గుజరాత్‌లోని రాజకీయ పార్టీలు మాత్రం మౌనం వహించడం విస్మయం కలిగిస్తోంది. కేవలం ఆప్ మాత్రమే స్పందించింది. ముఖ్యంగా నిందితులను కాపాడేందుకు విస్తృతంగా ప్రయత్నాలు చేసినట్లు విమర్శలు ఎదుర్కొంటున్న బిజెపి నేతలు మౌనం వహిస్తున్నారు. నిందితులకు క్షమాభిక్ష కల్పించి విడుదల చేయాలని సిఫార్సు చేసిన జైలు సలహా కమిటీ సభ్యుడైన గోధ్రా బిజెపి ఎంఎల్ఏ సికె రాహుల్ మాత్రం కోర్టు తీర్పు విషయంలో ఎటువంటి వ్యాఖ్యానం చేయలేనని తప్పించుకున్నారు. మొత్తం తీర్పు చదివిన తర్వాతనే ఏమైనా చెప్పగలను అన్నారు. 2022లో నిందితులను శిక్ష తగ్గించి విడుదల చేసినప్పుడు వారు 'మంచి సంస్కారాలు గల బ్రాహ్మణులు' అంటూ కొనియాడి పెనువివాదంలో ఆయన చిక్కుకున్నారు. మరోవంక, సుప్రీం కోర్టు ఆదేశం మేరకు ఈ కేసులో 11 మంది నిందితులు తిరిగి రెండు వారాలలో జైలుకు వేడతారా లేదా తప్పించుకు తిరుగుతారా? అనే చర్చ ఒక వంక జరుగుతుంది. అన్నింటికీ మించి నిందితులను కాపాడేందుకు నేరమయ దుర్మార్గానికి పాలపడిన వ్యవస్థలు, వ్యవస్థలలో బాధ్యులను జవాబుదారీగా చేసే విధంగా సుప్రీం కోర్టు తీర్పు దోహదం చేయకపోవడం దురదృష్టకరం. ఆ విధంగా జవాబుదారీగా చేయగలిగితే తప్ప ఇటువంటి నేరాలను కట్టడి చేయడం సాధ్యం కాదు.

# స్వతంత్ర సమరయోధుడు, మాజీ మార్కెట్ చైర్మన్ &ఎంపీపీ తాటికొండ రామ నరసింహారెడ్డి జయంతి వేడుకలు



నేరేడుచర్ల, జనవరి 16(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల టౌన్ లో తాటికొండ రామ నరసింహారెడ్డి జయంతి స్వాతంత్ర సమరయోధుడు మాజీ సర్పంచ్ మాజీ ఎంపీపీ మాజీ మార్కెట్ చైర్మన్ తాటికొండ రామ నర్సింహారెడ్డి 100 వ జయంతిని నేరేడుచర్ల లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఏర్పాటుచేసిన రామ నర్సింహారెడ్డి చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వనతం చిన్న వెంకటరెడ్డి, కౌన్సిలర్లు బచ్చలగురు ప్రకాష్, రాణపంగ నాగయ్య, భరత్, మధ్య సొసైటీ చైర్మన్ యామిని వీరయ్య, నాయకులు కొణతం సత్యనారాయణ రెడ్డి, చల్లా శ్రీలత రెడ్డి, సుంకరి క్రాంతి, కుమార్పిడమర్తి రాజు, కొనత సీతారాం రెడ్డి, మాల్యాద్రి, తాళ్ల సురేష్ రెడ్డి, సత్య నారాయణ రెడ్డి, నలబోలు నర్సిరెడ్డి, చంద్రయ్య, మచ్చ శ్రీను, ఆకారపు వెంకటేశ్వర్లు, నాగరాజు, వెంకటయ్య, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, వెంకన్న, పాండు నాయక్, లక్ష్మారెడ్డి, హెచ్ఎం బట్టు మధు, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అందరూ కలిసి చదువుకున్నారు ఆపదలో అండగా నిలిచిన మిత్రులు

**– తోటి స్నేహితులు 40,000 ఆర్థిక సాయం"**



గరిడేపల్లి, జనవరి 16(తీన్మార్ న్యూస్): పోనుగోడు గ్రామానికి చెందిన నవ్య ను అమినాబాద్ కి చెందిన మల్లెపల్లి భాస్కర్ కి ఇచ్చి వివాహం జరగ్గా ఇటీవల అతను అనారోగ్యంతో మరణించడంతో ఆమెతో పాటు విద్యోదయ హై స్కూల్ లో కలిసి చదువుకొన్న 2011 – 2012 బ్యాచ్ చిన్ననాటి స్నేహితులు, స్నేహితరాలు చిన్న వయసులోనే భర్తని కోల్పోయి చిన్న పిల్లలు కలిగి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బొలిశెట్టి నవ్య ని కలిసి ఓదార్చి తామందరం అండగా ఉంటామని ధైర్యం చెప్పి తమ వంతు సహాయంగా రూ.40000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలిసి చదువుకోవడమే కాదు కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరికి ఒకరు తోడుగా అండగా నిలవాలని అన్నారు. స్నేహం అంటే సంతోషాన్ని మాత్రమే పాలుపంచుకోవడం కాదన్నారు. కష్టాల్లో వారికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి జయంతి



రామన్నపేట, జనవరి 16(తీన్మార్ న్యూస్): మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ కేంద్రం మంత్రి సూదిని జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండి జమిరోద్దిన్, మాజీ సర్పంచ్ అకవరపు మధుబాబు, గొదాసు పృధ్వీరాజ్, ఎండి అక్రం, ఎండి నాసర్, కునురు కృష్ణ, ఎర్ర శేఖర్, కేశవదాసు వెంకటేష్, బర్ల స్వామి, లవణం సాయి, మెటె క్రాంతి, నోముల ప్రవీణ్, ఎటేల్లి పరమేష్, చెరుకు మహేష్, అజార్, రిజ్వాన్, గురుకు శివ, వీరమల్ల శ్రీనివాస్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.


# వాలీబాల్ పోటీలను ప్రారంభించిన వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్





రామన్నపేట, జనవరి 16(తీన్మార్ న్యూస్): మండలంలోని నీర్నేముల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా కీర్తి శేషులు నోముల ఇస్తారి జ్ఞాపకార్థం గ్రామ 6వ వార్డు సభ్యులు నోముల ధనమ్మ యాదగిరి సహకారంతో నిర్వహిస్తున్న గ్రామీణ స్థాయి క్రీడోత్సవాలలో భాగంగా మంగళవారం వాలీబాల్ పోటీలను వారి కుటుంబ సభ్యులు వార్డు సభ్యులతో కలిసి రామన్నపేట మండల వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో మానసిక, శారీరక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామీణ ప్రాంతంలోని యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి క్రీడలు దోహదపడుతాయని ప్రభుత్వాలు క్రీడాకారులకు తగిన శిక్షణలు ఇచ్చి, బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యత పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చల్లమల్ల గోవర్ధన్, సుర్వి సతీష్, గ్రామయువకులు చిప్పలపల్లి రామచంద్రం, సుర్వి రమేష్, ఆవుల శ్రీదర్, జెట్టి శివ ప్రసాద్, సుర్వి శివ, నోముల తరుణ్, గణేష్, బత్తిని ఉపేందర్, ఆవుల మల్లేష్, దాసరి శ్రవణ్, నాగటి మహేష్, చినపాక రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకంటి నర్సింహా కు బిఎస్పి ఘన నివాళి





రామన్నపేట, జనవరి 16(తీన్మార్ న్యూస్): మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి నర్సింహ అనారోగ్యంతో తుదిశ్వాశ విడిచారు. వారి భౌతికయానికి బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య, మండల ఉపాధక్షులు గుని రాజు, గిరి, గ్రామ, మండల బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బూస్టర్ డోసు అవసరమా? నిపుణులు ఏమంటున్నారు?

దేశంలో కరోనా వైరస్ కేసులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపుతున్న కరోనా వైరస్‌లోని కొత్త సబ్–వేరియంట్ జేఎన్.1 భారతదేశంలోకి ప్రవేశించింది. కేరళలో తొలి కేసు నమోదైన తర్వాత గోవా, మహారాష్ట్రతో సహా పలు రాష్ట్రాల్లో కేసులు పెరుగుతున్నాయి. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. అయితే ప్రస్తుతం బూస్టర్ డోసు లేదా నాలుగో వ్యాక్సిన్ తీసుకోవాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇండియా సార్స్– కోవ్–2 జెనోమిక్స్ కన్సార్టియం చీఫ్ ఎన్‌కే అరోరా మాట్లాడుతూ.. కొత్త సబ్–వేరియంట్‌లు వ్యాప్తి చెందుతున్నప్పటికీ కరోనా వ్యాక్సిన్ బూస్టర్ డోసుతీసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. డాక్టర్ అరోరా మాట్లాడుతూ.. 60 ఏళ్లు పైబడిన వారు, తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న వారు మాత్రమే, ఇప్పటికీ వ్యాక్సిన్ తీసుకోని పక్షంలో ముందుజాగ్రత్త చర్యగా వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం సాధారణ ప్రజలకు నాలుగో డోసు అవసరం లేదని చెప్పారు. ఓమిక్రాన్‌లోని ఈ కొత్త సబ్–వేరియంట్‌కు సంబంధించిన కేసులు తీవ్రంగా లేవని, వైరస్ సోకినవారిని ఆసుపత్రిలో చేర్చాల్సిన అవసరం లేదని అన్నారు. జేఎన్.1 సబ్‌వేరియంట్ లక్షణాలు.. జ్వరం, ముక్కు కారటం

# క్రికెట్ కిట్ల పంపిణీ చేసిన ఆవుల దుర్గేష్



జవహర్ నగర్, జనవరి 16(తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల దుర్గేష్ క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ అన్ని క్రీడల్లో కల్లా క్రికెట్ ప్రత్యేక స్థానమని ఆటతోపాటు పిల్లల్లో మానసిక ఆనందాన్ని కలగజేస్తుందని, మాట ఇచ్చిన ప్రకారం పిల్లలకు తన సొంత నిధులతో సుమారు 30 వేల రూపాయల విలువ చేసే క్రికెట్ కిట్టును వారికి అందించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ నగర్ లోని యూత్ ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ దుర్గేష్ అన్న అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, యువకులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా అదృశ్యం.. ఆచూకీ కోసం గాలింపు



జవహర్ నగర్, జనవరి 16(తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతి నగర్ లో గీత మరియు భర్త, కుమారుడితో కలిసి నివాసముంటున్నారు. ఈనెల 15వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన గీత ఇంతవరకు తిరిగి రాకపోవడంతో ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల బంధువుల ఇండ్లలో వెతికిన ఆచూకీ లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్మీ అమర వీరుల స్థూపానికి స్థలం కేటాయించండి



**– నేరేడుచర్ల పట్టణ ప్రజల తరపున ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేత**

నేరేడుచర్ల, జనవరి 16(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఆర్మీ అమరవీరుల స్తూపం కొరకు నిధుల సేకరణ జరుగుతుందని కావున స్థలం కేటాయించాలని నేరేడుచర్ల పట్టణ ప్రజల తరఫున నేరేడుచర్ల ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దొంత రెడ్డి కరుణాకర్ రెడ్డి, సుంకర క్రాంతికుమార్, యారావ సురేష్, దేవులపల్లి శంకరాచారి, కొనతం అనిల్ రెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, చిగుర్ల సాయిరాజ్, పొనుగోటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నిదానపల్లి లో కుక్కల బెడద తీరేది ఎన్నడో...?



రామన్నపేట, జనవరి 16(తీన్మార్ న్యూస్): మండలంలోని నిదానపల్లి గ్రామంలో వీధి కుక్కల బెడద అధికమైంది. కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో గ్రామంలో రాకపోకలు సాగించాలంటేనే ప్రజలు భయాభ్రాంతులకు గురవుతు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీటికి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# స్వర్గీయ జైపాల్ రెడ్డికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరు, జనవరి 16(తీన్మార్ న్యూస్): ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డ్ గ్రహీత మాజీ మంత్రివర్యులు స్వర్గీయ శ్రీ జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డులో గల వారి విగ్రహనికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# హరిదాసు భాగ్యలక్ష్మి కి సత్కారం



రాజాపేట, జనవరి 16(తీన్మార్ న్యూస్): ధనుర్మాసంలో వేకువ జామున గోదాదేవి వచనాలతో సంకీర్తనలు చేస్తూ సంక్రాంతి వరకు ముగింపు చేసిన హరిదాసు రేపాక మురళి కూతురు భాగ్యలక్ష్మి కి రాష్ట్ర రజక సంఘం సీనియర్ నాయకులు సట్టు తిరుమలేష్ కుటుంబ సభ్యులు, రాజాపేట పట్టణ ప్రజలు తోచిన విధంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా పలువురు భాగ్యలక్ష్మి ఆహ్వానిస్తూ తోచిన విధంగా నగదు,బియ్యంను అందజేసి శ్రీ స్వామి వారి ఆశీస్సులు పొందారు. మార్గశిర మాసంలో గ్రామంలో హరిదాసు సంకీర్తనలతో భాగ్యలక్ష్మి తన తల్లితో కలిసి చేపట్టడం పట్ల గ్రామానికి ప్రజలకు ఎంతో సంతోషం మేలు కలుగుతోందని పలువురు తెలిపారు. తీవ్రమైన చలిలో భాగ్యలక్ష్మి సంకీర్తనలతో గ్రామంలో తిరగడం గొప్ప విషయమని అభినందించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పూస బాలకిషన్



రామన్నపేట, జనవరి 16(తీన్మార్ న్యూస్): మండలంలోని తుమ్మల గూడెం గ్రామానికి చెందిన పల్లపు దేవేందర్ ఇటీవల అకాల మరణం చెందారు. మృతిని కుటుంబాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకృష్ణ పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజే శారు. ఆయన వెంట గ్రామ ఉపసర్పంచ్, టెలికాం బోర్డు డైరెక్టర్ గర్ధాస్ సురేష్, గ్రామశాఖ అధ్యక్షలు సింగనబోయిన గణేష్, పెద్దగోని వెంకటేశం, పబ్బు మచెందర్, మందడి గోపాల్ రెడ్డి, పలుగుల మల్లేష్, ఉల్లే కృష్ణ, పుట్టల నరసింహ, పగుడా భారత్, నరేష్,సాయి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కు చెల్లించుకున్న రాజాపేట కాంగ్రెస్ యువజన నాయకులు



రాజాపేట, జనవరి 16(తీన్మార్ న్యూస్): ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలవాలని ఎన్నికల సమయంలో మదన దుర్గమ్మ తల్లిని రాజాపేట కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మొక్కుకున్నారు. ఆయన ఎన్నికల్లో 50 వేల మెజారిటీ తోఎమ్మెల్యేగా గెలిచినందున మంగళవారం రాజపేట మండలం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మొక్కును చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఐరేని నవీన్ కుమార్, యువజన నాయకులు శ్రీరాముల ప్రశాంత్, గుర్రం రూపేష్, కాకల భరత్, మారోజు వెంకటేష్, దేవస్థాన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# యూపీ సర్కారు ప్రతిపాదన హర్షనీయం

జగిత్యాల: వృద్ధాప్యంలో బిడ్డల నిరాదరణకు గురువతున్న తల్లిదండ్రులకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఊరట కల్పించే ప్రతిపాదన చేయడం పట్ల తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం లోని అస్సోసియేషన్ కార్యాలయంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్టియన్ సీనియర్ సిటీజేన్స్ సోదర, సోదరీమణు లకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ యూపీ ప్రభుత్వ ప్రతిపాదన పై విలేకరులతో మాట్లాడారు. పిల్లల వ్యవహార శైలి నచ్చకపోతే వారిని గెంటి వేసే అధికారం వృద్ధులైన తల్లిదండ్రులకు కల్పించే ప్రతిపాదనను స్వాగతించారు.తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొద్ది రోజుల్లోనే ప్రజల కోసం వయోధికుల రక్షణ చట్టం లో ప్రయోజనకర సవరణలు చేస్తారని తమ అస్సోసియేషన్ తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు ఆధ్వర్యంలో ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రదాన కార్యదర్శి గౌరిశెట్టీ విశ్వనాతం,కోశాధికారి వెలుముల ప్రకాష్, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి.సి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్, సంయుక్త కార్యదర్శి బోబ్బాటి కరుణ,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,రాయికల్ అధ్యక్షుడు సాయన్న, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,పట్టణ అధ్యక్షుడు సతీశ్ రాజు,కార్యదర్శి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పతంగులు పంపిణీ

**– బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్**



వనపర్తి టౌన్ జనవరి 16(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట పైన ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న విద్యార్థులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులకు 50 బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్ పతంగులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు ఆకాశంలో గాలిపటాలు కనువిందు చేస్తుంటాయి. అయితే చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు సంక్రాంతి పండుగకే గాలి పటాలు ఎగరవేయడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అని సంక్రాంతి పండుగతో చలికాలం పూర్తై వసంత కాలంలోకి ఆహ్వానం పలకడం కోసం గాలిపటాలను ఎగురవేస్తారు. ఆధ్యాత్మికంగా మరో కారణం కూడా ఉంది. ఆరు నెలల తర్వాత సకల దేవతలు నిద్ర నుంచి మేల్కొంటారని వారికి ఆహ్వానం పలికేందుకు పతంగులను ఎగరవేస్తారు. ఈ కార్యక్రమంలో అఖిల, కృష్ణవేణి, ఆరాధ్య, అవిక రాధిక, పుష్ప, లలిత, సూర్య, యువరాజ్, పృథ్విసాగర్, మా ఇన్ బేగం, తేజ కుమార్, జశ్వంత్, లవ్ కుమార్, చందు, భవాని, గాయత్రి, రాధా, రిద్వాన, లక్ష్మి , కే.లక్ష్మి, రఘు, సుభాష్, బ్రహ్మం, మన్యం, నరేష్, ఏ.రమేష్ కుమార్, కే కురుమూర్తి, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికల్లాసాన్ని పెంపొందిస్తాయి

**– సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి**



రాజాపేట, జనవరి 16(తీన్మార్ న్యూస్): క్రీడలు మానసికల్లాసాన్ని పెంపొందిస్తాయని జాల సర్పంచ్ గుంటి మాసూదాన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జాల గ్రామంలో తెలంగాణ రాష్ట్రం క్రీడా ప్రాంగణానికి సంబంధించిన క్రీడ సామాగ్రిని యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులు క్రీడా స్ఫూర్తితో రాణించాలన్నారు. గ్రామంలోని యువతకు తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, ఉప సర్పంచ్ గంధముల నర్సింహులు, వార్డు సభ్యులు, యువత, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్ వద్ద గోనెసంచిలో మృతదేహం కలకలం







ఇబ్రహీంపట్నం, జనవరి 16(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలో పండుగ పూట దారుణం చోటు చేసుకుంది. హైదరాబాద్ నగర శివారు రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పరిధిలోని బ్రాహ్మణపల్లి ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఓ మూటలో లభించిన మృతదేహం స్థానికంగా కలకలం రేపింది. అయితే ఆ మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉంది. గోనే సంచిలో మృతదేహాన్ని మూటకట్టి గుర్తుతెలియని వ్యక్తులు ఓఆర్ఆర్ పై నుంచి కిందకి పడేశారు. కూళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహం నుంచి దుర్వాసన రావడంతో గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని అది ఎవరి మృతదేహం, ఎవరు చంపి అలా పడేశారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అయితే మరణించిన వ్యక్తి పురుషుడని 40 ఏళ్ల వయస్సు ఉంటుందని ఇప్పటికే పోలీసులు గుర్తించారు. ఈ సంఘటన పై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# చెలిమిల్లలో అయోధ్య అక్షంతలు పంపిణీ







**– అక్షింతల పంపిణీలో పాల్గొన్న వివిధ సంఘాల మహిళలు మరియు నాయకులు**

వనపర్తి టౌన్, జనవరి 16(తీన్మార్ న్యూస్): పెబ్బేర్ మున్సిపాలిటీ ఐదో వార్డ్ చెలిమిళ్ళ గ్రామంలోని వివిధ సంఘాల నాయకులు మరియు మహిళలు పార్టీలకు అతీతంగా శ్రీరాముని అక్షింతలు ప్రతి గడపగడపకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22వ తారీకున జరగబోయే అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి హిందూ బంధువు ఈ కార్యక్రమంలోని పాల్గొనాలని వారు కోరారు. మనం ఎన్నో ఏళ్లుగా కలలు కంటున్నా రామ మందిర నిర్మాణం నేడు పూర్తి అవుతున్నందుకు ప్రతి హిందూ బంధువులు మరియు ఇతర మతాలవారు సంతోషపడుతున్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం ప్రతి హిందువు యొక్క కళా, ఆ కళా నేడు నిజమవుతున్న సందర్భంగా ప్రతి హిందువు మరియు ఇతర మతస్తులవారు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలోని చెలిమిళ్ళ హిందూ బంధువులు అందరూ పాల్గొన్నారు.

# ఆర్అండ్ఆర్ గెజిట్ జాబితాకు ఎదురుచూపులు

బోయినపల్లి: అదనపు టీఎంసీ కాలువ నిర్మాణంలో ముంపునకు గురవు తున్న నిర్వాసితులకు అందించాల్సిన ఆర్అండ్ఆర్ పరిహారం జాబితాపై నేటికీ ఉత్కంఠ వీడటం లేదు. మూణ్నెళ్ల క్రితం గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన అధికారులు క్షేత్రస్థాయిలో చేపట్టిన సర్వే జాబితాలోని పేర్లను చదివి వినిపించారు. దీనిపై పలువురు జాబితాపై అభ్యంతరాలు వ్యక్తం చేయడంతోపాటు పేర్లు తొలగించాలని ఫిర్యాదులు చేయగా, మరికొంత మంది తప్పిపోయిన వారి పేర్లు చేర్చాలని కోరుతూ దరఖాస్తులను అధికారు లకు అందించారు. కాళేశ్వరం అదనపు టీఎంసీ కాలువ నిర్మాణంలో భాగంగా బోయినపల్లి మండలం దేశాయపల్లిలో వరద కాలువకు అవతలి వైపు ఉన్న ఇళ్లు ముంపునకు గురవుతున్నాయి. ఇళ్లు కోల్పోతున్న నిర్వాసి తులకు ఆర్అండ్ఆర్ పరిహారం అందించడంలో భాగంగా అధికారులు ఏడాదిన్నర క్రితం గ్రామంలో (సోషియో ఎకనామిక్ సర్వే) ఇంటింటి సర్వే నిర్వహించారు. నిర్వాసితుల నివాసం, వృత్తి ఇతర వివరాలు నమోదు చేసుకోవడంతోపాటు రేషన్, ఆధార్ కార్డు ఇతర ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిర్వహించిన సర్వే జాబితాపై పలు మార్లు గ్రామ సభ నిర్వహించడానికి ఏర్పాట్లు చేయగా వాయిదా పడింది. నిర్వాసితులు కొంత మంది తమకు ఒకేసారి పరిహారం చెల్లింపులు చేయాలని (ఓటీఎస్, వన్‌టైం సెటిల్‌మెంట్) కోరగా మరికొంత మంది తమకు ఆర్అండ్ఆర్ కాలనీ ఏర్పాటు చేసి పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎవరికి వారు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఒక్కో నిర్వాసిత కుటుంబానికి 75 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.6.60 లక్షల పరిహారం, ఇంటి నిర్మాణానికి రూ.1.25 లక్షలు చెల్లిస్తామని అధికారులు వెల్లడించారు. ఆర్అండ్ఆర్ కాలనీ ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఓటీఎస్ (వన్‌టైం సెటిల్‌మెంట్) పరిహారం కోరితే రూ.12 లక్షలు చెల్లిస్తామన్నారు. అయితే నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ కాలనీ కోసం భూసేకరణ చేయడానికి వరద కాలువ సమీపంలో 11 ఎకరాలు పీఎన్ (ప్రిలిమినరీ నోటిఫికేషన్) ప్రచురించారు. గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించిన అధికారులు 144 మంది నిర్వాసితులుగా మారుతున్నట్లు గుర్తించారు. గ్రామ సభలో జాబితా చదువుతున్న సమయంలో పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. మొదటగా 119 మంది నిర్వాసితులతో జాబితా రూపొందించగా తర్వాత 133 మందితో రెండోది, అనంతరం 144 మందితో మూడో జాబితా తయారు చేయడంపై పలువురు ప్రశ్నించారు. అనర్హుల పేర్లు తొలగించాలంటూ అధికారులకు ఫిర్యాదులు వెళ్లగా, అదే సమయంలో అర్హుల పేర్లు తప్పిపోయినట్లు స్థానికులు వినతి పత్రాలు అందజేశారు. నిర్వాసితుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులపై గ్రామంలో విచారణను అధికారులు పూర్తి చేశారు. విచారణ అనంతరం 141 మందితో తుది జాబితా సిద్ధమైనట్లు సమాచారం.

# టిప్పర్లను అడ్డుకున్న రైతులు



గన్నేరువరం: మిడ్ మానేరు ప్రాజెక్టు కుడికాల్వకు అనుసంధానంగా నిర్మించిన ఉపకాల్వ- 14 సమీపంలో ఉన్న వ్యవసాయ బావులను పూడ్చవద్దని వేడుకుంటూ గునుకులకొండాపూర్ గ్రామానికి చెందిన రైతులు కాల్వ సమీపంలో మట్టితో వెళ్తున్న టిప్పర్లను అడ్డుకున్నారు. అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రబీ పనుల్లో రైతులం దరూ నిమగ్నమయ్యారని, ఈ బావులపై ఆధారపడి నాట్లు వేసుకుంటు న్నామని తెలిపారు. బావుల పూడ్చివేత వల్ల పొలాలకు సాగు నీరు లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల చర్యల వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ఈ పనులను వెంటనే అధికారులు నిలిపివేసి, మూడు నెలల సమయం ఇవ్వాలని కోరారు. లేకుంటే ఆత్మహత్యలే శరణ్యమన్నారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సొల్లు అజయ్‌వర్మ, వార్డు సభ్యుడు నాగపూరి శంకర్, రాజేందర్‌రెడ్డి, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యం




ఖమ్మం:హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యమని అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం క్లాస్ – 3, పోస్టుమెన్, ఎంటీఎస్ కార్యదర్శి మధు సూదన్ రావు అన్నారు. స్థానిక హెడ్ పోస్టాఫీస్‌లో నిర్వహించిన ఎన్ఎఫ్‌పీఈ సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ ఒత్తిళ్లకు, చర్యలకు భయపడవద్దని, ఉద్యమాలతో అనేక సమస్యలను పరిష్కరించుకున్నామని, అదే స్ఫూర్తి కొనసాగించాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ సమ్మె చేస్తున్న గ్రామీణ తపాలా సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలిగించిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ దేశ సంపదను పెట్టుబడిదారు లకు దోచిపెడుతోందని విమర్శించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కుమార్, మహమ్మద్, నాయకులు రామశాస్త్రి, ఎన్ఆర్‌సీ రావు, లెనిన్ శ్రీనివాస్, ఎస్వీ రావు, అబ్దుల్, రవీందర్ రావు, రాజేశ్వరి, అమల, కనకయ్య, సురేష్, శ్రీనివాసరావు, కాశీం, శేషు, రామారావు పాల్గొన్నారు. అనంతరం సంఘం డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వై. సత్యనారాయణ, కార్యదర్శిగా పెరుగు నాగేశ్వరరావు, కోశాధికారిగా ఎం.శ్రీరాం ఎన్నికయ్యారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



మహబూబ్‌నగర్ క్రైం:పొలానికి నీళ్లు పెట్టడానికి మోటార్ ఆన్ చేసే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి ఓ యువకుడు మృతి చెందాడు. మండలంలోని జమిస్తాపూర్ చెందిన శరత్‌కుమార్(19) ఉదయం తండ్రి గోపాల్‌తో కలిసి గ్రామ శివారులో ఉన్న వరి పంట పొలానికి నీళ్లు పెట్టడం కోసం మోటార్ స్విచ్ఛాన్ చేసే క్రమంలో షాక్ తగలడంతో తీవ్ర గాయా లు అయ్యాయి. చికిత్స కోసం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గులికల మందు మింగి మహిళ బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలోని జేపల్లి పంచాయతీ పరిధిలో నెమలిగుట్టతండాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెమలిగుట్టతండాకు చెందిన రాత్‌లవత్ బుజ్జి (39) అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ నెల 20వ తేదీన గులికల మందు తిని అపస్మారకస్థితిలో పడిపోయింది. స్థానికులు గమనించి కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ నాగయ్య తెలిపారు. జడ్చర్ల:రైలు కిందపడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని గొల్లపల్లి రైల్వేస్టేషన్ పరిధిలోచోటు చేసుకుంది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ కృష్ణ కథనం మేరకు.. మిడ్జిల్ మండలం బైరంపల్లికి చెందిన గొడుగు మహేశ్(23) జల్సాగా తిరు గుతుండేవాడు. ఈ క్రమంలో తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురై రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.మృతదేహాన్ని గుర్తించామని.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ వివరించారు.

## హమాస్ టన్నెల్‌లో మృతదేహాలు.. బయటకు తీసిన ఐడీఎఫ్



హమాస్ మిలిటెంట్ల భరతం పట్టడమే లక్ష్యంగా గాజా స్ట్రిప్‌పై వైమానిక, భూతల దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ సైన్యం.హమాస్ చేతిలో బంధించబడి చంపబడిన ఐదు ఇజ్రాయెల్ బంధీల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్(ఐడీఎఫ్) పేర్కొంది. హమాస్ ఏర్పాటు చేసుకున్న సొరంగాల నుంచి ఇజ్రాయెల్ బంధీల మృతదేహాలను ఐడీఎఫ్ సేనలు వెలికి తీశాయి. దీనికి సంబంధించిన వీడియోను ఐడీఎఫ్ ఎక్స్( ట్వీటర్)లో పోస్ట్ చేసింది. 'ఇంటలిజెన్స్ సాయంతో ఐడీఎఫ్ బలగాలు అక్టోబర్ 7న హమాస్ మిలిటెంట్లు బంధీలుగా తీసుకువెళ్లిన ఐదుగురు ఇజ్రాయెల్ పౌరుల మృతదేహాలను హమాస్ సొరంగం నుంచి బయటకు తీశామని' అని ఐడీఎఫ్ వెల్లడించింది. బయటకు తీసిన మృతదేహాలు..

# ప్రపంచాన్ని వణికించిన భూకంపాలు ఇవే..!

ప్రపంచంలో 2023లో భారీ స్థాయిలో భూకంపాలు సంభవించాయి. వీటివల్ల అపార ఆస్తి, ప్రాణ నష్టం జరిగింది. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఈ ఏడాది ప్రపంచంలో వచ్చిన కొన్ని ప్రధాన భూకంపాల గురించి తెలుసుకుందాం..! ఈ ఏడాది ఫిబ్రవరి 6న టర్కీ, సిరియాలో భారీ స్థాయిలో భూకంపం సంభవించింది. టర్కీ దక్షిణ, మధ్య ప్రాంతంలో భూమి రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రతతో కంపించింది. సిరియాలో ఉత్తర, పశ్చిమ ప్రాంతంలో భూప్రకంపనలు వచ్చాయి. కొన్ని గంటల వ్యవధిలోనే 7.8 తీవ్రతతో మరోసారి భూకంపం వచ్చింది. భూమిలోపల 95 కిమీ లోపల భూకంప కేంద్రం కేంద్రీకృతమై ఉంది. ఈ విపత్తులో అపార ఆస్తి నష్టం జరిగింది. ఈ భూకంపంలో 59,259 మంది ప్రాణాలు కోల్పోయారు. టర్కీలో 50,783 మంది కాగా.. సిరియాలో 8,476 మంది మృత్యువాతపడ్డారు. టర్కీ జనాభాలో 1.4 కోట్ల మంది ప్రభావితమయ్యారని అంచనా. సుమారు 1.5 లక్షల మంది నిరాశ్రయులయ్యారని ఐరాస అంచనా వేసింది. దక్షిణ ఈక్వెడార్‌లో 2023 మార్చి 18న భారీ స్థాయిలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.8 తీవ్రతతో సంభవించిన ఈ భూకంపం ఎల్ ఓరో, అజువే, గుయాస్ ప్రావిన్స్‌లలో భారీ నష్టాన్ని కలిగించింది. దాదాపు 446 మంది గాయపడ్డారు. 16 మంది మరణించారు. ఈక్వెడార్ జనాభాలో దాదాపు సగం మంది 8.41 మిలియన్ల మంది ప్రజలు ఈ భూకంపంతో ప్రభావితులయ్యారు. దేశంలోని మొత్తం 24 ప్రావిన్సుల్లోని 13 ప్రావిన్సుల్లో భూమి కంపించింది. 2023, మార్చి 21న ఆఫ్ఘనిస్థాన్‌లోని బదక్షన్ ప్రావిన్స్‌లో భారీ స్థాయిలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.5 తీవ్రతతో భూమి కంపించింది. దాదాపు 1000 కిలోమీటర్ల వైశాల్యంలో భూమి కంపించింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని 9 ప్రావిన్స్‌లలో ప్రజలు ఈ భూకంపంతో ప్రభావితమయ్యారు. కనీసం 10 మంది మరణించారు. 80 మంది గాయపడ్డారు. 665 కంటే ఎక్కువ ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈ భూకంపం కారణంగా పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్, రావల్పిండి, లాహెూర్, క్వెట్టా, పెషావర్‌లలో ప్రకంపనలు వచ్చాయి. కొండచరియలు విరిగిపడటంతో కారకోరం హైవే మూసుకుపోయింది. బునెర్ జిల్లాలో డజన్ల కొద్దీ ఇళ్లు కూలిపోయి 40 మంది గాయపడ్డారు. ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా జమ్ము కశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో ప్రకంపనలు సంభవించాయి. 2023 సెప్టెంబరు 8న మొరాకోలోని మరకేష్–సఫీ ప్రాంతంలో భారీ స్థాయిలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.8–6.9 తీవ్రతతో భూమి కంపించింది. దాదాపు 2,960 మంది ప్రాణాలు కోల్పోయారు. మరకేష్‌లోని చరిత్రాత్మక ప్రదేశాలు ధ్వంసమయ్యాయి. స్పెయిన్, పోర్చుగల్, అల్జీరియాలో కూడా భూప్రకంపనలు కనిపించాయి. మొరాకో చరిత్రలో నమోదు చేయబడిన అత్యంత బలమైన భూకంపాల్లో ఇది ప్రధానమైంది. 1960 అగాదిర్ భూకంపం తర్వాత దేశంలో అత్యంత ఘోరమైన భూకంపం ఇదే. 2023లో టర్కీ–సిరియా భూకంపం తర్వాత ఇందులోనే అత్యంత ఎక్కువ ప్రాణ నష్టం సంభవించింది. 1,00,000 మంది పిల్లలతో సహా మరకేష్, అట్లాస్ పర్వతాల పరిసర ప్రాంతాల్లో 2.8 మిలియన్ల మంది ప్రజలు ప్రభావితమయ్యారు. 2023 అక్టోబర్ 7న పశ్చిమ ఆఫ్ఘనిస్తాన్‌లోని హెరాత్ ప్రావిన్స్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.3 తీవ్రతతో భూమి కంపించింది. గంటల వ్యవధిలో వరుసగా నాలుగు సార్లు భూకంపం రావడం భారీ నష్టాన్ని కలిగించింది. మొదటి రెండు భూకంపాలు అక్టోబర్ 7న హెరాత్ నగరానికి సమీపంలో సంభవించాయి. అక్టోబర్ 11, 15 తేదీల్లో అదే ప్రాంతంలో మరో రెండు భూకంపాలు 6.3 తీవ్రతతో సంభవించాయి. ఈ భూకంపాల్లో 1,482 మంది ప్రాణాలు



కోల్పోయారు. 2,100 మందికి గాయాలయ్యాయి. 43,400 మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమయ్యారు. 1,14,000 మందికి మానవతా సహాయం అవసరమైందని అంచనా. క్షతగాత్రుల సంఖ్య ఎక్కువ స్థాయిలో ఉండటంతో సరైన ఆస్పత్రి సౌకర్యాలు అందలేదు. ఆసుపత్రులు కిక్కిరిసిపోయాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. 2023 నవంబర్ 3న నేపాల్ కర్నాలీ ప్రావిన్స్‌లోని జాజర్‌కోట్ జిల్లాలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 5.7 తీవ్రతతో భూమి కంపించింది. 154 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 375 మంది గాయపడ్డారు. పశ్చిమ నేపాల్, ఉత్తర భారతదేశం అంతటా భూప్రకంపనలు కనిపించాయి. 2015 నుంచి నేపాల్‌లో సంభవించిన అత్యంత ఘోరమైన భూకంపం ఇదే కావడం గమనార్హం. మరణాల్లో జాజర్‌కోట్ జిల్లాలో 101 మంది ప్రాణాలు కోల్పోగా.. పశ్చిమ రుకుమ్ జిల్లాలో 52 మంది మరణించారు. మరణించిన వారిలో 78 మంది పిల్లలు కూడా ఉ?న్నారు. నేపాల్‌లోని పదమూడు జిల్లాల్లో దాదాపు 62,039 ఇళ్లు ప్రభావితమయ్యాయి. వాటిలో 26,550 ఇళ్లు కుప్పకూలాయి. 2023 నవంబర్ 17న ఫిలిప్పీన్స్ మిండనావో ద్వీపంలోని సారంగని ప్రావిన్స్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.7 తీవ్రతతో భూమి కంపించింది. ఈ విపత్తులో 11 మంది మరణించారు. 730 మంది తీవ్రంగా గాయపడ్డారు. పొరుగున ఉన్న ఇండోనేషియాలో కూడా ప్రకంపనలు వచ్చాయి. 644 ఇళ్లు కూలిపోగా.. 4,248 ఇళ్లు దెబ్బతిన్నాయి.

## డేంజర్ బెల్స్.. దేశంలో 63 మందికి

# కొత్త వేరియంట్ జేఎన్.1



**న్యూఢిల్లీ :**మూడేళ్ల కిందట ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ మరోసారి ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. మొన్నటి వరకు తగ్గుముఖం పట్టిన మహమ్మారి ఒక్కసారిగా విజృంభిస్తోంది.భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కేసులు అమాంత పెరిగాయి. ఒకవైపు కొవిడ్ కేసులు పెరుగుతుంటే.. మరోవైపు కొత్త వేరియంట్ బయటపడి మరింత కలవరపెడుతోంది. ఇటీవలే కొవిడ్ సబ్ వేరియంట్ జేఎన్.1 (%జీచీ%.1) గుర్తించిన విషయం తెలిసిందే.ప్రస్తుతం ఈ కొత్త వేరియంట్ చాపకింద నీరులా విస్తరిస్తోంది. రోజురోజుకు ఆ వేరియంట్ కేసులు పెరిగిపోతున్నాయి. డిసెంబర్ 23 వరకూ దేశవ్యాప్తంగా 63 ఒమిక్రాన్ సబ్ వేరియంట్ అయిన జేఎన్.1 కేసులు నమోదైనట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వీటిల్లో గోవాలోనే అత్యధికంగా 34 కేసులు నమోదైనట్లు తెలిపాయి. మహారాష్ట్రలో 9, కర్ణాటకలో 8, కేరళలో 6, తమిళనాడులో 4, తెలంగాణలో 2 జేఎన్.1 కేసులు బయటపడినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.ఇదిలాఉండగా.. భారత్‌లో కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4 వేల మార్క్‌ను దాటింది. కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల మేరకు.. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఎ వ్యవధిలో 312 కొత్త కేసులు బయటపడ్డాయి. దీంతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 3,742 నుంచి 4,054కు పెరిగింది. ఇక తాజా కేసుల్లో అత్యధికంగా కేరళలో 128 కేసులు వెలుగుచూశాయి.రోజే ఒక మరణం నమోదైంది. దీంతో మొత్తం కొవిడ్ కారణంగా మరణించిన వారి సంఖ్య 5,33,33కి చేరింది. ఇక 24 గంటల్లో 315 మంది కొవిడ్ నుంచి కోలుకున్నారు. దీంతో మొత్తం కోలుకున్న వారి సంఖ్య 4.44 కోట్లకు (4,44,71,860) చేరుకుంది. ప్రస్తుతం దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరగడానికి ఈ కొత్త వేరియంట్ కారణమని తెలుస్తోంది. దీంతో ఈ కొత్త వేరియంట్‌తో ప్రజల్లో తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## పొగమంచుతో

# పెరిగిన వాహన ప్రమాదాలు

**న్యూఢిల్లీ :**చలికాలంలో పొగమంచు రోడ్డు ప్రమాదాలకు కారణంగా మారుతోంది. విజిబులిటీ తగ్గిన కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా పొగమంచు కారణంగా యూపీలోని ఆగ్రాలో పలు వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బహ్రైచ్–బలరాంపూర్ హైవేపై డబుల్ డెక్కర్ బస్సు, ట్రక్కు ఢీకొన్నాయి. ఈ ప్రైవేట్ బస్సు గుజరాత్ నుంచి బలరాంపూర్ జిల్లా వైపు వెళ్తోంది. ఈ క్రమంలో బహ్రైచ్–బలరాంపూర్ హైవేలోని ధరస్వాన్ గ్రామం సమీపంలో బియ్యం లోడుతో వస్తున్న ట్రక్కును డబుల్ డెక్కర్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్, ఇద్దరు ప్రయాణికులు మృతి చెందారు. మరో 25 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విచారం వ్యక్తం చేశారు. హాపూర్‌లో పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారి–9పై సుమారు 15 వాహనాలు ఒక్కొక్కటిగా ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో పలువురు గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదం కారణంగా రోడ్డుపై చాలాసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరోవైపు ఆగ్రాలోనూ పొగమంచు కారణంగా రోడ్డుపై డ్రైవింగ్ ఇబ్బందికరంగా మారింది. పొగమంచు కారణంగా పలు వాహనాలు ఢీకొన్నాయి. ఈ



ప్రమాదంలో దాదాపు ఐదుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన జాతీయ రహదారిలోని ఎత్మాద్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సిద్ధార్థనగర్‌లోనూ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బన్సీ కొత్వాలి పరిధిలోని బెల్బన్వా గ్రామంలో ఒక పికప్ వాహనం, బైక్ ఢీకొన్నాయి. పశువులను తప్పించబోయిన పికప్ వాహనం బైక్‌ను ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందారు. కాగా పికప్ వాహనంలో అక్రమంగా పశువులను తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించి, వాటిని గోశాలకు తరలించారు. ఈ ఉదంతంలో ఇద్దరి అదుపులోనికి తీసుకుని విచారిస్తున్నారు. పికప్ వాహనాన్ని సీజ్ చేశారు.

## ఫ్రాన్స్‌ను వీడేందుకు 303 భారతీయులకు లభించిన అనుమతి.. విమానం ఎటు వెళ్లనుంది..?



**న్యూఢిల్లీ,**మానవ అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారంతో 303 మంది భారతీయులతో నికరాగువా వెళుతున్న విమానాన్ని ఫ్రాన్స్ లో నిలిపివేసిన సంగతి తెలిసిందే. గత వారం లెజెండ్ ఎయిర్ లైన్స్ విమానం ఫ్రాన్స్‌లో వాట్రీ విమానాశ్రయంలో ఇంధనం నింపుకునేందుకు దిగిన సమయంలో అధికారులు దానిని స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా ప్రయాణికులంతా ఫ్రాన్స్ అధికారుల ఆధీనంలో ఉన్నారు. అయితే తాజాగా ఈ విమానం తన ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించేందుకు అనుమతి లభించినట్లు సమాచారం. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం.. 303 మంది భారతీయులతో ఉన్న ఈ విమానం ఫ్రాన్స్‌ను వీడేందుకు అనుమతి లభించింది. అయితే, ఈ విమానం ఎటు వెళ్తుందన్న దానిపై స్పష్టత లేదు. షెడ్యూల్ ప్రకారం గమ్యస్థానమైన నికరాగువా వెళ్తుందా..? లేక భారత్‌కు వస్తుందా..? లేదంటే దుబాయ్‌కి తిరిగి వెళ్తుందా..? అన్నది తెలియరాలేదు. కాగా, రొమానియన్ కంపెనీ లెజెండ్ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తున్న ఏ340 విమానం 303 మంది భారతీయ ప్రయాణికులతో గురువారం దుబాయ్ నుంచి నికరాగువాకు బయలుదేరింది. ఈ క్రమంలో ప్యారిస్‌కు తూర్పున 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫ్రాన్స్‌లోని వాట్రీ విమానాశ్రయంలో ఇంధనం నింపుకునేందుకు విమానం ల్యాండ్ అయ్యింది.

అయితే, 'మానవ అక్రమ రవాణా' జరుగుతోందన్న గుర్తుతెలియని వ్యక్తుల నుంచి అందిన సమాచారంతో విమానాన్ని ఫ్రాన్స్ అధికారులు తమ అధీనంలోకి తీసుకున్నారు. ఈ క్రమంలో విమానంలోని ప్రయాణికులను రెండు రోజుల పాటు ఎయిర్‌పోర్టులోనే అధికారులు ప్రశ్నించారు. విచారణ అనంతరం తాజాగా విమాన ప్రయాణానికి పూర్తి అనుమతులు జారీ చేసినట్లు సంబంధిత అధికారులు వెల్లడించినట్లు వార్తా సంస్థ పీటీఐ నివేదించింది. ప్రయాణికుల్లో 11 మంది చిన్నారులు ఒంటరిగా ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు.

# ఆగిపోతున్న సరకు రవాణా..!

## హౌతీ దాడులతో ప్రశ్నార్థకంగా మారిన సరఫరా




అంతర్జాతీయ వాణిజ్యానికి జీవనాడి లాంటి సూయెజ్ కాలువలో 2021లో అతిపెద్ద కంటైనర్ నౌకల్లో ఒకటైన ఎవర్ గివెన్ చిక్కుకున్న విషయం తెలిసిందే. జపాన్‌కు చెందిన షూయీ కిసెన్ కేకే సంస్థకు చెందిన ఈ నౌకను అష్టకష్టాలతో ఎలాగోలా బయటకు తీసుకొచ్చిన ఉదంతం ఉంది. ఈ ఘటన వల్ల ప్రపంచ వాణిజ్యంపై చాలా ప్రభావం పడింది. వేల టన్నుల్లోని సరకు రవాణా నిలిచిపోయింది. అయితే సూయెజ్ కాలువకు ఆనుకుని ఉన్న ఎర్ర సముద్రం ప్రపంచ నౌకా రవాణాకు కీలక మార్గం. ఈజిప్టులోని సూయెజ్ కాలువ మీదుగా ఈ మార్గాన్ని షిప్పింగ్ కంపెనీలు రవాణాకు ఉపయోగించుకుంటాయి. మధ్యధరా సముద్రం మీదుగా రవాణాకు ఇది అత్యంత దగ్గరి మార్గం. ఆఫ్రికా చుట్టూ తిరిగి రాకుండా దక్షిణ, తూర్పు ఆసియాలకు ఇది ఎంతో అనుకూలమైన మార్గం. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం నేపథ్యంలో ఇప్పుడీ మార్గం ప్రమాదంలో పడింది. యెమెన్ కేంద్రంగా హౌతీ రెబల్స్ సరకు రవాణా చేసే నౌకలపై దాడులకు దిగుతుండటంతో ప్రపంచ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. హౌతీ దాడులతో షిప్పింగ్ కంపెనీలు ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంటున్నాయి. ఆఫ్రికాలోని బిజోటీ పక్కనే ఉన్న బాబ్ ఎల్–మండెబ్ మార్గంలో నౌకల రవాణా నిలిపేయనున్నట్లు ప్రకటించాయి. ఇది 10శాతం అంతర్జాతీయ వాణిజ్యంపై ప్రభావం చూపనుంది. ఎర్ర సముద్రం మీదుగా 35 శాతం రవాణాను ఆపేశాయి. మార్స్క్, ఎంఎస్‌సీ, హపాగ్ లాయిడ్ కంపెనీలు ఇప్పటికే రవాణాను నిలిపేశాయి. ప్రపంచ వ్యాప్తంగా వార్షిక షిప్పింగ్ వ్యాపారం 14 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. అది ప్రపంచ జీడీపీలో 16శాతం. అన్ని రవాణా వ్యవస్థల కంటే షిప్పింగ్ చౌకగా ఉంటుంది. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం ప్రారంభమయ్యాక నౌకా రవాణా వ్యయం పెరిగింది. 40 అడుగుల కంటైయినర్ ధర 5 శాతం పెరిగింది. ఏడాదికి 19,000 నౌకలు సూయెజ్ కాలువ మీదుగా ప్రయాణిస్తాయి. దీనివల్ల 30 రోజుల సమయం కలిసి వస్తుంది. అదే ఆఫ్రికా చుట్టూ తిరిగి వస్తే అధిక రవాణా వ్యయంతోపాటు సమయం వృథా అవుతుంది. దాంతోపాటు ప్రధానంగా సముద్ర దొంగల భయం ఎక్కువగా ఉంటుంది. ఆసియా దేశాలు, ఈజిప్టు, ఈశాన్య ఐరోపాకు భారత్ నుంచి నౌకల ద్వారా సరకు రవాణా అవుతోంది. దీనికి ఎర్ర సముద్ర మార్గాన్ని వినియోగించుకుంటోంది. దీంతోపాటు అంతర్జాతీయ నౌకల్లో సిబ్బందిగా భారతీయులే అధికంగా ఉంటారు. మొత్తం సిబ్బందిలో 12 శాతం భారతీయులే. సముద్రపు దొంగల నుంచి ఇప్పటికే వారు ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. తాజాగా యుద్ధం నేపథ్యంలో వారికి హౌతీ రెబల్స్ ప్రమాదకరంగా మారారు. ఎర్ర సముద్రం మీదుగా సుదీర్ఘకాలం సరకు రవాణాకు అంతరాయం కలిగితే ఐరోపాలో ధరలు పెరుగుతాయి. సూయెజ్ కాలువ ద్వారా జరిగే సరకు రవాణాలో చమురు ఐదో వంతు ఉంటుంది. రెండు వైపులా రోజుకు దాదాపు 9 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా అవుతుంది. దీనికి ఆటంకం కలిగితే 2024లో చమురు ధరలు భారీగా పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హౌతీ తెగకు చెందిన వారి హక్కుల పరిరక్షణ పేరుతో జైదీ షియాలు హౌతీ గ్రూపును ఏర్పాటు చేశారు. పశ్చిమాసియాలో అమెరికా, ఇజ్రాయెల్ పెత్తనాన్ని ఈ గ్రూపు వ్యతిరేకిస్తుంటుంది. పశ్చిమ యెమెన్‌ను కేంద్రంగా చేసుకుని ఈ గ్రూప్ తన కార్యకలాపాలు సాగిస్తోంది. ఇరాన్‌తోపాటు ఈ ప్రాంతంలోని ఇస్లామిక్ గ్రూపులు హౌతీ రెబల్స్‌కు మద్దతుగా నిలుస్తున్నాయి. ఎర్ర సముద్ర ముఖద్వారంగా ఉన్న బాబ్ ఎల్–మండెబ?పై హౌతీ రెబల్స్‌కు ఆధిపత్యం ఉంది. ప్రస్తుతం ఈ గ్రూపునకు అబ్దుల్–మాలిక్ అల్ హౌతీ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నాడు.

# యువత చదువుతోపాటు క్రీడాల్లో ఉత్సాహంగా పాల్గొనాలి





భువనగిరి, జనవరి 16(తీన్మార్ న్యూస్): యువత చదువుతోపాటు క్రీడాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని యువ నాయకుడు బండ నవీన్ కుమార్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మైలారం గ్రామంలో బండ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేసి ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడాల్లో కూడా ఉత్సాహంగా పాల్గొని జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా ముందంజలో ఉండి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 6 టీంలు పాల్గొనగా మొదటి బహుమతి గా కీసరి శ్రవణ్ రెడ్డి టీం, రెండవ బహుమతి ఎనుగు శ్యామల్ రెడ్డి టీం లు గెలుచుకున్నారు. ఆ టీం లకు బెస్ట్ బ్యాట్స్‌మెన్ గా నిమ్మల రమేష్, బెస్ట్ బౌలర్ శ్రావణ్ రెడ్డి, గా రాణించారు.

# కూరగాయల సాగుకు రైతు దూరం

పుట్టపర్తి, : మార్కెట్ సౌకర్యం, గిట్టుబాటు ధర లేకపోవడంతో కూరగాయల సాగుపై అన్నదాతలు ఆసక్తి చూపడం లేదు. నాలుగున్నరేళ్లుగా కుదేలయ్యామని, దిగుబడి కూడా తగ్గిందని రైతులు వాపోతున్నారు. నాలుగేళ్లుగా రాయితీ పథకాలు కల్పించక ప్రభుత్వం రైతులకు మొండి చేయి చూపుతోంది. 2018-19 వరకు రైతులకు విరివిగా రాయితీలు ఇచ్చి సాగు చేయించారు. తుంపర సేద్యం, డ్రిప్ పరికరాలు, హైబ్రిడ్ విత్తనాలు, మినీ ట్రాక్టర్లు వంటివి అందించారు. ఇప్పుడు మాత్రం వాటికి కోత పెట్టారు. పేరుకే పథకాలు, రాయితీలు అందడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. రోజురోజుకూ కూరగాయల సాగు పెట్టుబడి పెరిగిపోతోంది. గత ప్రభుత్వం పలు రకాల పథకాలతో మేలు చేసే ప్రయత్నం చేసింది. రైతు ప్రభుత్వంగా చెప్పుకొనే ఈ నాయకులు మాత్రం అన్నదాతల సంక్షేమాన్ని గాలికొదిలేశారు. శ్రీసత్యసాయి జిల్లావ్యాప్తంగా 11,179 హెక్టార్లలో కూరగాయల పంటలు సాగు చేశారు. టమాటా, బెండ, బీర, కాకర, చిక్కుడు, వంకాయ, మునగ వంటి పంటలు వేసినా లాభాలు రావడం లేదు. వచ్చిన పంట కూడా కొన్నిసార్లు వైరస్, తెగుళ్ల బారినపడి పూర్తిగా నష్టపోవాల్సిన పరిస్థితిలో రైతులు కన్నీరుపెడుతున్నారు. రబీలో నవంబరు, డిసెంబరులో పంట పెడితే ఎండాకాలంలో కోతలు ఉంటాయి. మంచి ధర వస్తుందని ఆశతో కూరగాయల మొక్కలు నాటుతున్నారు. ఏ రాయితీ అందక పెట్టుబడి విపరీతంగా పెరిగిపోతోంది. దీంతో అనుకున్నంత ధరలేక అప్పులే మిగులుతాయని రైతులు వాపోతున్నారు. కూరగాయల పంటలో కోత సమయం మెదలైన తరవాత రోజూవారీ కాయను కత్తిరించవచ్చు. అలా కోతలు చేస్తూనే, క్రమం తప్పకుండా మార్కెట్‌కు తరలించి పంటను అమ్ముకోవాల్సి ఉంటుంది. కానీ, మార్కెట్ సదుపాయం లేక రైతులు బాగేపల్లి, బెంగళూరు, హైదరాబాద్, చిత్తూరు (ములకల చెరువు), తదితర ప్రాంతాలకు



తీసుకుపోయి విక్రయించాల్సి వస్తోంది. పంటను బయటకు తీసుకుపోయినప్పుడు రవాణాకు కేజీ కాయపై రూ.5-6 అదనంగా పడుతుందని, అలాగే అధికంగా కమీషన్లు చెల్లించాలని వాపోతున్నారు. అదే స్థానికంగా మార్కెట్ సదుపాయం కనుక ఉంటే ఇక్కడే అమ్ముకొని బాడుగలు ఖర్చు, శ్రమ తగ్గుతాయని రైతులు అంటున్నారు. ఒక్క టమాటాకు మాత్రం అనంతపురం మార్కెట్ ఉన్నా అక్కడ దళారులంతా ఏకమై గిట్టుబాటు ధర కల్పించకుండా చెప్పినంతకే విక్రయించాలని ఒత్తిడి చేస్తుండటంతో ఏ మాత్రం లాభం రావడం లేదు. కూలీలకు ఎక్కువ డబ్బులు చెల్లిస్తేనే వస్తున్నారు. అవసరమైనప్పుడు అధికంగా ఇస్తామన్నా దొరకని పరిస్థితి. పంట పూర్తయ్యే వరకూ మొక్కలు నాటడం ఎరువులు, పురుగు మందులు జల్లడం, కలుపు తీయడం, కోతకోయడం ఇలా నిత్యం ఎంతో పని ఉంటుంది. కొన్ని పంటలకు కనీసం 20రోజులకు ఒకసారైనా కలుపు తీయడం తప్పనిసరి. అలాంటప్పుడు కూలీలు దొరక్క సతమతమవుతున్న రైతులు ఎంతోమంది ఉన్నారు. రోజుకు రూ.300కు పైగా చెల్లిస్తేనే వస్తామంటున్నారు.

## సంచార పశువైద్యం..

# నిర్వహణ అస్తవ్యస్తం

పుట్టపర్తి,:ప్రభుత్వ ఆర్భాటం తప్ప క్షేత్రస్థాయిలో పాడి రైతులకు పశు వైద్య సేవలు అందడం లేదు. రైతుల చెంతకే మెరుగైన వైద్య సేవలందించాలనే లక్ష్యంతో డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ పథకాన్ని తీసుకొచ్చారు. క్షేత్రస్థాయిలో ఈ పథకం నీరుగారిపోతోంది. జిల్లాలో నియోజకవర్గానికి రెండు చొప్పున మొత్తం 13 అంబులెన్సు వాహనాలు ఏర్పాటు చేశారు. అందులో రెండు మరమ్మతులకు గురయ్యాయి. ఆ ఉన్న వాహనాల్లో కూడా అవసరమైన మందులు అందుబాటులో లేవు. అత్యవసర వైద్య సదుపాయాల కోసం హిందూపురం, పులివెందులలోని ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. చరవాణి ద్వారా ఫోన్ చేసినా సమయానికి వాహనాలు రాకపోవడంతో పశువులు మృత్యువాత పడుతున్నాయని రైతులు వాపోతున్నారు. సంచార పశువైద్య కేంద్రాలతో పాటు, పశువైద్యశాలలో వైద్యులు, సిబ్బంది కొరత అధికంగా ఉంది. పథకం ప్రారంభమై రెండేళ్లు గడవక ముందే ఈ వాహనాలు మూలకు చేరుతున్నాయి. వాహనాలు తక్కువ ఉండటంతో ఒక పశువు చికిత్స పూర్తయ్యాకే మరోచోటకు వెళుతున్నారు. ఈ పథకంలో భాగంగా నిర్వహణ బాధ్యతను ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించింది ప్రభుత్వం. అందువల్ల వైద్యులను కూడా తాత్కాలికంగా నియమిస్తున్నారు. కొన్నిచోట్ల వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. తలపుల మండలం పెద్దన్న వారిపల్లి, కొక్కంటిలో వైద్యులు అందుబాటులో లేరు. కొంతమేర వైద్యులను నియమించినా వారిలో కొందరు మానేయడంతో ఆ పోస్టులు ఖాళీగానే ఉంటున్నాయి. వైద్యుడు అందుబాటులో లేకపోతే విజయవాడ కేంద్రంగా టెలీ మెడిసిన్ ద్వారా వీడియోకాల్‌లో చికిత్స అందిస్తున్నామని సిబ్బంది చెబుతున్నారు. ఈ అంబులెన్సులో 81 రకాలు కాదు కదా.. కనీసం ప్రథమ చికిత్సకు




అవసరమైన మందులు కూడా ఉండటం లేదు. అధికారుల దృష్టికి వెళ్లినా పట్టించుకోవడం లేదు. పశువుల్లో తరచూ తలెత్తే జ్వరం, మేత మేయకపోవడం, అరుగుదల లేకపోవడం, వంటి సమస్యలకు సంబంధించిన మందులు, పెయిన్ కిల్లర్స్ కూడా దొరకని పరిస్థితి. ఒకవేళ అడిగినా నాలుగైదు ఇచ్చి సర్దుకోమంటున్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా మందులు సరఫరా చేయడం లేదు. 1962 నంబరుకు ఫోన్ చేస్తే వాహనం రైతు వద్దకు వచ్చి సేవలందించాలి. అత్యవసర పశువైద్యసేవలకు ఉపయోగపడే మొబైల్ వాహన అంబులెన్సులో వైద్యుడు, పారావెట్, అటెండర్ కమ్ డ్రైవర్ ఉంటారు. పశువుకు హిస్టారెక్టమీ సహా పలు శస్త్రచికిత్సలు, 20 రకాల పేడ పరీక్షలు, 15 రకాల రక్త పరీక్షలు చేసేందుకు వీలుగా 54 రకాల పరికరాలు, మినీ ఫ్రిజ్ వాహనంలో అందుబాటులో ఉండాలి.

# అనుయాయులకే గ్రామ పాలన



శింగనమల: గ్రామీణుల చెంతకు పాలన తీసుకురావాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. శింగనమల నియోజకవర్గంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధి మాత్రం తమకు అనుకూలంగా ఉన్న చోట గ్రామ సచివాలయాల నిర్మాణాలు చేపట్టారు. పంచాయతీ కేంద్రాలు, జనాభా అధికంగా ఉన్న గ్రామాలను వదిలి నాయకుల ఊర్లలో సచివాలయాలు నిర్మించారు. దీనిపై అధికార పార్టీ నాయకులే విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ పార్టీ సర్పంచి ఒకరు ఏకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించడం గమనార్హం. శింగనమల మండలం సోదనపల్లి పంచాయతీ కేంద్రంలో 450 కుటుంబాలు ఉండగా 2,640 మంది నివశిస్తున్నారు. ఇక్కడ గ్రామ సచివాలయం నిర్మించాల్సి ఉంది. ఎమ్మెల్యే భర్త, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి స్వగ్రామం ఈస్టునరసాపురంలో సచివాలయం నిర్మించారు. ఆ గ్రామంలో కేవలం 50 కుటుంబాలు మాత్రమే ఉన్నాయి. సోదనపల్లికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో గ్రామ సచివాలయం ఉండటంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోనే అతి పెద్ద పంచాయతీ రాచేపల్లి. దీని పరిధిలో నాలుగు గ్రామాలు ఉన్నాయి. దాదాపు 800 కుటుంబాల్లో 5,670 మంది నివసిస్తున్నారు. ఇక్కడ మంజూరైన సచివాలయాన్ని 150 కుటుంబాలు ఉన్న నిదనవాడలో నిర్మించారు. ఎమ్మెల్యే భర్త సామాజిక వర్గానికి చెందిన వారు ఆ గ్రామంలో అధికంగా ఉన్నారని, అందుకే ఇక్కడ కట్టారని రాచేపల్లి ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం రాచేపల్లిలో తాత్కాలిక సచివాలయం నిర్వహిస్తున్నారు. గతంలో సచివాలయానికి గ్రామస్థులు ముళ్లకంచె వేసి నిరసన వ్యక్తం చేశారు. న్యాయం కోసం వారు హైకోర్టును ఆశ్రయించారు.పుట్లూరు మండలం దోసలేడు పెద్ద పంచాయతీ. ఇక్కడ దాదాపు 3వేల మంది నివసిస్తున్నారు. వైకాపా నాయకుడి స్వగ్రామం చెర్లోపల్లికి గ్రామసచివాలయం తరలించి అక్కడ నిర్మాణం చేశారు. దోసలేడు, ఓబులాపురం గ్రామాల ప్రజలు చెర్లోపల్లికి వెళ్లాలంటే దాదాపు 6 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తోంది. రహదారి గుంతలు పడి అధ్వానంగా ఉండటంతో వారు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యే తీరును విమర్శిస్తున్నారు. జూలకాల్వ పంచాయతీలో రెండు గ్రామాలు ఉన్నాయి. ఇక్కడ 340 కుటుంబాల్లో దాదాపు 2,680 జనాభా నివాసం ఉంటున్నారు. ఇక్కడ నిర్మించాల్సిన గ్రామ సచివాలయాన్ని చిన్న పంచాయతీ అయిన కొరివిపల్లిలో కట్టారు. జూలకాల్వ నుంచి కొరివిపల్లికి దాదాపు ఆరు కిలోమీటర్ల దూరం ఉంటుంది. దీనిపై అధికార పార్టీకి చెందిన జూలకాల్వ సర్పంచి రాజరామోహన్‌రెడ్డి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం స్టే ఇవ్వడంతో నిర్మాణాలు నిలిపివేశారు. సర్పంచి జూలకాల్వలో సొంత స్థలం ఇస్తామన్నా ఎమ్మెల్యే కొరివిపల్లిలోనే నిర్మాణం చేస్తోందని ఆయన బహిరంగంగా ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని సూరేపల్లిలో నిర్మాణం చేయాల్సిన గ్రామసచివాలయాన్ని వైకాపా నాయకుడు కందికాపులకి తీసుకెళ్లారు. 3500 జనాభా కలిగి ఉన్న సూరేపల్లికి లేకుండా ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కందికాపులలో నిర్మాణం చేశారు. దాంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

# గోదాముల నిర్మాణం.. మొండిగోడలకే పరిమితం



అనంతపురం:మార్కెటింగ్‌శాఖ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో వ్యవసాయ గోదాములు, మార్కెట్ యార్డుల్లో అభివృద్ధి పనులు రెండేళ్ల కిందటే ప్రారంభమయ్యాయి. మొత్తం 195 గోదాములకు రూ.94.38 కోట్లు మంజూరు చేశారు. అందులో రూ.40 లక్షల చొప్పున 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 156 గోదాములు, 1000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గోదాములు 39 మంజూరయ్యాయి. రెండేళ్ల కిత్రమే పనులు మొదలయ్యాయి. అప్పట్లో గోదాముల నిర్మాణాలన్నీ ఒకే గుత్తేదారుకు అంటగట్టారు. పనులు ముందుకు సాగలేదు. ఈ ఏడాది సదరు పెద్ద గుత్తేదారు పనులన్నీ రద్దు చేశారు. ఎక్కడికక్కడే చిన్న గుత్తేదారులకు అప్పగించి నిర్మాణాలు మొదలుపెట్టారు. ఇప్పటికి 72 చిన్న గోదాములు గోడల వరకు పూర్తయ్యాయి. పెద్దవి ఒక్కటి కూడా మొదలుకాలేదు. అనంతపురం జిల్లాలో మొత్తం 102 వ్యవసాయ గోదాములకు రూ.48.36 కోట్లు మంజూరు అయ్యాయి. అందులో చిన్నవి 84కిగాను 22 పూర్తి చేశారు. మిగిలినవి ముందుకు సాగలేదు.శ్రీసత్యసాయి జిల్లాలో మొత్తం 93 వ్యవసాయ గోదాములకు రూ.46.02 కోట్లు మంజూరు చేశారు. అందులో గోడల వరకు చిన్నవి 50 పూర్తయ్యాయి. మిగిలినవి అసంపూర్తిగా ఉన్నాయి.అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో 8 అభివృద్ధి పనులకు మొత్తం రూ.12.10 కోట్లు మంజూరు చేశారు. 2020లోనే పనులు ప్రారంభమయ్యాయి. 137 కూరగాయల మార్కెట్ దుకాణాలకు రూ.7.30 కోట్లు, కవరింగ్ షెడ్డు నిర్మాణానికి రూ.3.40 కోట్లు మంజూరు చేశారు. అవన్నీ అసంపూర్తిగా మిగిలాయి. మార్కెట్ యార్డు ముందు భాగం 30 దుకాణాలకు రూ.1.20 కోట్లు, ప్రహరీకి రూ.55 లక్షలు, కొత్త పరిపాలన భవనానికి రూ.60 లక్షలు, పశువుల సంతలో సీసీ రోడ్డుకు రూ.30 లక్షలు మంజూరు చేశారు. రెండేళ్లవుతున్నా ఒక్క పనీ మొదలుకాలేదు.శ్రీసత్యసాయి జిల్లాలో పుట్టపర్తి మార్కెట్ యార్డును నల్లమాడలో నిర్మించేందుకు రూ.60 లక్షలు మంజూరు చేశారు. భవనం పనులు పూర్తి కాలేదు.తాడిపత్రి మార్కెట్ యార్డులో రూ.30 లక్షలతో గదుల నిర్మాణాలు సాగుతున్నాయి.

# 'ఎన్నికల్లో గుణపాఠం చెబుతాం'

## అనంతలో కొవ్వొత్తులతో అంగన్‌వాడీల ప్రదర్శన

అనంతపురం :అనంత నగరంలో అంగన్‌వాడీలు కొవ్వొత్తుల చేతబూని కదంతొక్కారు. అపరిష్కృత సమస్యల సాధన కోసం వారు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా వివిధ రూపాల్లో నిరసన ప్రదర్శనలు చేపడుతున్నారు. ఉమ్మడి అనంత జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ కొవ్వొత్తులతో ఆందోళన చేపట్టారు. వీరి సమ్మె ఆదివారం నాటికి 13వ రోజుకు చేరింది. ఈనెల 12 నుంచి అంగన్‌వాడీ కేంద్రాలను మూసి వేసి రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తొలుత సప్తగిరి సర్కిల్ నుంచి కొవ్వొత్తుల ర్యాలీ మొదలైంది. అక్కడి నుంచి రఘువీరా కాంప్లెక్స్ మీదుగా టవర్ క్లాక్ దాకా కొనసాగింది. ఇక్కడ ఉన్న గాంధీ విగ్రహం ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. అన్ని రకాల ఉద్యోగులను విస్మరించినట్లే అంగన్‌వాడీలను కూడా పట్టించుకోలేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజావ్యతిరేక



ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి అన్ని వర్గాల ప్రజలు నిరీక్షిస్తున్నారని జోస్యం చెప్పారు. ఈ నిరసనలో సీఐటీయూ నాయకులు నాగేంద్ర, వెంకట నారాయణ, అంగన్‌వాడీల సంఘం నాయకులు జమున, అరుణ, లక్ష్మీనరసమ్మ, నక్షత్ర, రుక్మిణి, భారతి పాల్గొన్నారు.

# సమన్వయంతో కేసుల పరిష్కారానికి కృషి

హిందూపురం:న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో వ్యవహరించి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేద్దామని ఉమ్మడి అనంత జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక సీనియర్ సివిల్ కోర్టు దస్త్రాలు పరిశీలించటానికి ఆయన హిందూ పురం వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో సిబ్బంది కొరత ఉందన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సిబ్బంది కొరత తీర్చేందుకు చర్యలు తీసుకొంటుందని పేర్కొన్నారు. సిబ్బంది కొరత పేరుతో సక్రమంగా పనిచేయకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. అనంతరం న్యాయవాదులు జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో మొక్కనాటి ఆ



ప్రాంతాన్ని పరిశీలించారు. న్యాయమూర్తులు శైలజ, శ్రీధర్, రాజ్యలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, హిదయతుల్లా, న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని పేట వేంకటరమణస్వామిని దర్శించుకున్నారు.

# ఎస్కేయూలో ఇష్టారాజ్యంగా అదనపు పదవులు



ఎస్కేయూ:శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో కొందరు ఆచార్యులకు ఇష్టారాజ్యంగా అదనపు పదవులు కట్టబెడుతుండటంతో వర్సిటీ నిధులు దుర్వినియోగమవుతున్నాయి. విద్యార్థులకు ఇక్కట్లు కూడా తప్పడం లేదు. గత ఉపకులపతి ఏకపక్ష నిర్ణయాలతో సమస్యలు తలెత్తుతున్నాయి. న్యాయ వివాదాలు పరిష్కరించడంలో వర్సిటీకి చెందిన అధికారులు ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అధికారుల ఉదాశీనతను ఆసరాగా చేసుకొని ఎస్కేయూ నిధులను కొందరు ఉద్యోగులు జేబులు నింపుకొంటున్నారు. న్యాయపరమైన చిక్కులు పరిష్కరించడానికి వర్సిటీ తరఫున న్యాయవాది ఉంటారు. ఆయనతో పాటు వర్సిటీలోని ఆచార్యులు, లేదా న్యాయవిద్య పూర్తి చేసిన అధ్యాపకులను నోడల్ అధికారిగా నియమిస్తారు. కానీ, వర్సిటీలో న్యాయశాస్త్ర విభాగంతో సంబంధం లేకుండా క్రీడలకు సంబంధించిన వ్యక్తిని నోడల్ అధికారిగా నియమించారు. ఇక్కడే సమస్యలు తలెత్తుతున్నాయి. ఇక్కడి అధికారుల తీరువల్ల ఏ ఒక్కకేసులోనూ వర్సిటీకి అనుకూలంగా తీర్పు రాలేదని విద్యార్థులు విమర్శిస్తున్నారు. ఎస్కేయూలో ప్రత్యేకంగా న్యాయశాస్త్ర విభాగం ఉంది. అధ్యాపకులు, విశ్రాంత ఆచార్యులను కూడా నోడల్ అధికారిగా నియమించవచ్చు. సంబంధం లేకుండా గత వీసీ ఇష్టారాజ్యంగా కొందరికి మాత్రమే అదనపు పదవులు కట్టబెట్టారు. కొందరు ఆచార్యులకు రెండు, మూడు పదవులు కట్టబెట్టారు. ఓ ఆచార్యకు ప్రిన్సిపల్, పరిశోధన- అభివృద్ధి విభాగం అధిపతి, మరో ఆచార్యుడికి సీడీసీ, ఇస్రో విభాగాధిపతి వంటి పదవులు ఉన్నాయి. ఒక ఆచార్యుడికి ఒక పదవి అదనంగా ఉండటం సహజం. కానీ, రెండు, మూడు అప్పగించారు.

# అధికార పార్టీ ఉండగా.. అనుమతి దండగ



చిత్తూరు:చిత్తూరు మండలంలో కొండలు, గుట్టలు మాయమవుతున్నాయి. గ్రామాల్లోని పశువులు, మూగ జీవాలకు దశాబ్దాలుగా గ్రాసాన్ని అందిస్తూ అన్నదాతలకు చేదోడు వాదోడుగా ఉన్న గుట్టలు కరిగిపోతున్నాయి.. అధికార పార్టీ నాయకుల అండతో ఓ గుత్తేదారు సంస్థ యథేచ్ఛగా తవ్వుతుండ టాన్ని చూసి పాడిరైతులు తల్లడిల్లుతున్నారు.. అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం వైకాపా నేతలకు జంకి వెనుకడుగు వేస్తోంది.. ప్రభుత్వానికి ఆదాయం రాకపోయినా ఫర్వాలేదు.. అధికార పార్టీ నాయకులకు కోపం రాకూడదనేలా ప్రవర్తిస్తున్నారు. చిత్తూరు-తచ్చూరు ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం చిత్తూరు ప్రాంతంలో శరవేగంగా సాగుతోంది. రోడ్డు పనులకు గ్రావెల్ అధికంగా అవసరమవడంతో ఓ నిర్మాణ సంస్థ కన్ను సమీపంలోని కొండలపై పడింది. సాధారణంగా ఇలాంటప్పుడు గుత్తేదారు సంస్థల ప్రతినిధులు ముందుగానే మట్టి, గ్రావెల్ తవ్వకాలకు గనులశాఖ అధికారులకు దరఖాస్తు చేసుకుంటారు. గ్రామస్థుల నుంచి ఎలాంటి అభ్యంతరాలు లేకుంటే, అది ప్రభుత్వ, గుట్ట పోరంబోకు స్థలమైతే రెవెన్యూ అధికారు లు నిరంభ్యంతర పత్రం ఇస్తారు. అనంతరం ప్రభుత్వానికి డెడ్ రెంట్, సీనరేజీ రూపేణా డబ్బులు చెల్లిస్తారు. ఈలెక్కన ప్రభుత్వ ఖజానాకు రూ.కోట్లలో ఆదాయం వస్తుంది. ఇవన్నీ పాటించాల్సిన అవసరం లేదని స్థానిక వైకాపా నాయకులు అభయమివ్వడంతో పనులు దక్కించుకున్న గుత్తేదారు సంస్థ పొక్లెయిన్లు, టిప్పర్లు నేరుగా కొండలపైకి వెళుతున్నాయి. ఇప్పటికే నరిగపల్లె, దిగువమాసాపల్లి, తదితర ప్రాంతాల్లో కొండలు కొల్లగొట్టారు. పాలంతోపు కొండపై తవ్వకాలను మొదట్లో స్థానిక వైకాపా నేతలు వ్యతిరేకించారు. అనంతరం వారికి కొంత డబ్బు ముట్టజెప్పడంతో నోళ్లు మూతపడ్డాయి. గుట్ట పూర్తిగా చదును చేశాక ఆ భూమిని అన్యాక్రాంతం చేసుకోవచ్చనే ఆలోచనా వారికి తట్టింది. దీంతో అక్రమ తవ్వకాలకు పూర్తిగా సహకరిస్తున్నారు. రెవెన్యూ, గనులు, ఎస్ఈబీ అధికారులకు వీటికి అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ఉంది. అధికార పార్టీ నాయకుల ప్రమేయంతోనే ఈ తంతు జరుగుతోందని తెలిసినా వారు మిన్నకున్నారు. ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోంది. ప్రకృతి సంపద మాయమవుతోంది. పాడిరైతుల జీవనోపాధి దెబ్బతింటోంది. కేవలం వైకాపా నేతల ఒత్తిళ్లకు తలొగ్గే అధికార యంత్రాంగం గుత్తేదారు సంస్థకు జీహుజూర్ అంటోంది. అన్నదాతల నోట్లో మట్టి కొడుతూ వేడుక చూస్తోంది. తాజాగా చిత్తూరు మండలంలోని పాలంతోపు సమీప కొండను కొల్లగొట్టే పనిని సదరు నిర్మాణ సంస్థ మొదలుపెట్టింది. ఇప్పటికే ఓ గుట్ట పూర్తిగా తవ్వేసి మట్టి తరలించింది. ఇప్పుడు పక్కనేఉన్న మరో గుట్టనూ తవ్వడం మొదలుపెట్టింది. దాదాపు 15 ఎకరాల విస్తీర్ణం మేర గ్రావెల్ తీస్తున్నారు. నిత్యం నాలుగు హిటాచీలు, వందల సంఖ్యలో లారీలు ఈ ప్రాంతంలో దుమ్ము రేపుకొంటూ తిరుగుతు న్నాయి. ఈ తంతు జరుగుతోంది. స్థానికులు పలుమార్లు అభ్యంతరం తెలిపినా ఏమాత్రం లెక్క చేయలేదు. గుట్టను ఖాళీ చేస్తే మూగజీవాలు గడ్డి కోసం ఇక్కట్లు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పినా వారి గోడు వినిపించుకోవడం లేదు.

## చలికాలం ఖాళీ కడుపుతో గోరు వెచ్చని
# నీరు తాగితే.. రోగాలన్నీ పరార్!

గతంలో కరోనా మహమ్మారి వచ్చిన తర్వాత నుంచి రాష్ట్రమంతా అతలాకుతలం అయింది. చాలా మంది ఆరోగ్య విషయంలో పలు రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే ఇప్పుడు మరోసారి కరోనా కేసులు తెలుగు రాష్ట్రాల్లో భారీగానే పెరుగుతున్నాయి. సంక్రాంతి రాబోతుండటంతో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. దీంతో చిన్నా పెద్ద జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే ఉదయం గోరు వెచ్చని నీరు తాగడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. గోరు వెచ్చని నీటిని ఉదయం పూట తాగితే ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. అలాగే మలబద్ధకం సమస్య దరిచేరదు. ఉదయం లేవగానే గోరువెచ్చని



నీటిని తాగితే అధిక బరువు నుంచి బయటపడవచ్చు. కొలెస్ట్రాల్ తగ్గడంతో పాటు, పొట్ట కూడా తగ్గుతుంది. పరగడుపున గోరు వెచ్చని నీటిని తీసుకోవడం వల్ల ముక్కు దిబ్బడకు చెక్ పెట్టవచ్చు.

## భారీగా పెరిగిన బంగారం ధర..
# తులం ఎంతకు చేరిందో తెలుసా?

బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ధర తగ్గుతుందనుకునే లోపే ఇంకా పైపైకి ఎగబాకుతున్నాయి. మరోసారి భారీగా పెరిగిన బంగారం ధరలు.. జీవన కాల గరిష్టాల్ని నమోదు చేశాయి. బంగారం ధరలు వరుసగా రెండో రోజు పెరిగాయి. దేశీయ మార్కెట్లో 22 క్యారెట్ల బంగారం రేటు రూ. 200 ఎగబాకగా.. ఏకంగా రూ. 58 వేల మార్కు దాటేసింది. స్వచ్ఛమైన బంగారం ధర 24 క్యారెట్లపై రూ. 260 పెరిగి ప్రస్తుతం రూ. 63,490 వద్ద ఆల్ టైమ్ గరిష్టాన్ని తాకింది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం%ా% ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 58,350లుగా ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 63,640గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 58,750లు ఉండగా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 64,090గా నమోదైంది. ముంబై, బెంగళూరు, కేరళ, హైదరాబాద్, వరంగల్, విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 58,200 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ. 63,490గా కొనసాగుతోంది. బంగారం ధర పెరిగితే. వెండి



ధర మాత్రం తగ్గింది. దేశీయ మార్కెట్‌లో కిలో వెండిపై రూ. 500 తగ్గి.. రూ. 79,000లుగా ఉంది. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, పుణెలో కిలో వెండి ధర రూ. 79,000గా ఉంది. బెంగళూరులో 77,000గా ఉంది. ఇక చెన్నై, కేరళ, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ. 80,500 వద్ద కొనసాగుతోంది.

# మౌలికంలో అగ్రస్థానమే అదానీ లక్ష్యం



దిల్లీ: దేశీయ మౌలిక రంగంలో అగ్ర స్థానంలో కొనసాగాలనే లక్ష్యాన్ని అదానీ గ్రూప్ నిర్దేశించుకుంది. ఇందుకోసం వచ్చే పదేళ్లలో మూలధన వ్యయం కింద రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్నట్లు గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ తెలిపారు. ఈ పెట్టుబడులకు సంబంధించిన కొన్ని వివరాలను ఇటీవల తెలిపారు. దేశంలో అతి పెద్ద మౌలిక సదుపాయాల సంస్థగా తన స్థానాన్ని నిలబెట్టుకునేందుకు వచ్చే పదేళ్లలో రూ.7 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టబోతున్నట్లు అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ స్టాక్ ఎక్స్ఛేంజీలకూ సమాచారం అందించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఇప్పటికే గనులు, విమానాశ్రయాలు, రక్షణ, ఏరోస్పేస్, సౌర శక్తి పరికరాల తయారీ, రహదారులు, మెట్రో, రైలు, డేటా కేంద్రాలు, వనరుల నిర్వహణలో కొత్త వ్యాపారాలను అభివృద్ధి చేస్తోంది. నౌకాశ్రయాల (పోర్టుల) వ్యాపారం బాగా నడుస్తోంది. 'కర్బన తటస్థ నౌకాశ్రయ కార్యకలాపాలతో 2025 నాటికి జాతీయ స్థాయిలో ఒక ప్రమాణాన్ని నెలకొల్పాలనుకుంటున్నాం. అలాగే 2040కి నికర శూన్య ఉద్గార స్థితికి చేరేందుకు సిద్ధమవుతున్నాం. వాతావరణ హిత పరివర్తన కోసం అన్ని క్రేన్లను విద్యుదీకరించడం, డీజిల్ ఆధారిత అంతర్గత రవాణా వాహనాల నుంచి బ్యాటరీ ఆధారిత వాహనాలకు మారడం, 1000 మెగావాట్ల క్యాప్టివ్ పునరుత్పాదక సామర్థ్యాన్ని అదనంగా నెలకొల్పడం వంటివి మా ప్రణాళికలో భాగమ'ని అదానీ వివరించారు. తూర్పు, పశ్చిమ తీరాల్లో ఓడరేవులు కలిగిన అతి పెద్ద సముద్ర నౌకాశ్రయ ఆపరేటర్‌గా అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఏపీఎస్ఈజెడ్) కొనసాగుతోంది. 2024-25 నాటికి 5000 హెక్టార్లలో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని రక్షించాలనే లక్ష్యంతో సంస్థ ఉంది. గుజరాత్‌లోని కచ్‌లో ప్రపంచంలోనే అతి పెద్ద హరిత ఇంధన పార్క్‌ను నిర్మిస్తున్నట్లు వివరించారు. రాన్ ఎడారిలో 726 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ స్మారక ప్రాజెక్టు అంతరిక్షం కూడా కనిపిస్తుందని అదానీ తెలిపారు. 2 కోట్ల ఇళ్లకు విద్యుత్ అందించేలా 30 గిగావాట్లను ఇక్కడ ఉత్పత్తి చేయనున్నామని పేర్కొన్నారు. ఇక్కడి నుంచి 150 కి.మీ. దూరంలో ముంద్రాలో సౌర, పవన విద్యుత్ కోసం ప్రపంచంలోనే అత్యంత విస్తృతమైన, సమగ్రమైన పునరుత్పాదక ఇంధన తయారీ పర్యావరణ వ్యవస్థల్లో ఒక దానిని సృష్టిస్తున్నామని అదానీ వివరించారు.

## 2024లో ఈవీలదే జోరు..
# పరిశ్రమ వర్గాల అంచనా



దిల్లీ: ఈ ఏడాది వాహన రంగంలో రికార్డు స్థాయి విక్రయాలు నమోదయ్యాయి. అయితే, కొత్త సంవత్సరంలో అమ్మకాలు తగ్గొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు విద్యుత్ వాహనాలు సహా ఇతర స్వచ్ఛ ఇంధన ఆధారిత వాహనాలను స్వీకరించడానికి వినియోగదారులు సిద్ధమవుతున్నారు. ప్రయాణికుల వాహన విక్రయాలు ఈ ఏడాది ముగిసే నాటికి 40 లక్షల యూనిట్లు దాటేస్తాయని అంచనా. జనవరి నుంచి ధరలు పెరుగుతుండడం సహా సంవత్సరాంతపు ఆఫర్లతో డిసెంబర్ చివర్లో అమ్మకాలు గణనీయంగా పుంజుకునే అవకాశాలున్నాయి. అయితే, వచ్చే ఏడాది విక్రయాల వృద్ధి కాస్త మందగిస్తుందని మారుతీ సుజుకీ ఛైర్మన్ ఆర్‌సీ.భార్గవ అంచనా వేశారు. ఈ తరుణంలో వాహన పరిశ్రమలో వేగవంతమైన వృద్ధి కోసం చిన్న కార్ల విభాగాన్ని పునరుద్ధరిం చడం చాలా అవసరమన్నారు. ప్రయాణికుల వాహన విభాగంలో ఎంట్రీ లెవెల్ కార్ల వాటా 2018-19లో 14 శాతంగా ఉండేది. ఈ ఏడాది ఏప్రిల్-అక్టోబర్ నాటికి అది 4 శాతానికి తగ్గింది. వచ్చే ఏడాది విద్యుత్ వాహన విక్రయాలు పుంజుకుంటాయని భార్గవ అంచనా వేశారు. అయితే, తటస్థ కర్బన ఉద్గార లక్ష్యాన్ని సాధించే దిశగా ఇతర హరిత సాంకేతికతలపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దాదాపు అన్ని విభాగాల్లో ఈవీల వాటా పెరుగుతుందని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ మేనన్ తెలిపారు. మొత్తంగా 2024లో వాహన విక్రయాల ఔట్‌లుక్ సానుకూలంగా ఉందని పేర్కొన్నారు. మరోవైపు ప్రస్తుతం అమల్లో ఉన్న ఫేమ్ స్కీమ్2024 మార్చిలో ముగియనుండగా.. ప్రభుత్వం మరోకొత్త పథకంతో ముందుకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడే వినియోగదారులకు అందుబాటు ధరల్లో ఈవీలు లభిస్తాయన్నారు. 'ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్' అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ఆటోమొబైల్ రంగం స్థిరమైన వృద్ధికి సిద్ధంగా ఉందని అంచనా వేశారు. ప్రయాణికుల వాహన విభాగంలో తక్కువ వృద్ధి నమోదవుతుందన్నారు. ద్విచక్ర వాహనాల్లో అత్యధిక వృద్ధిని అంచనా వేశారు. మరోవైపు ఎస్‌యూవీలకు వచ్చే ఏడాది మరింత గిరాకీ ఉంటుందని హ్యుందాయ్ మోటార్ ఇండియా సీఓఓ తరుణ్ గార్గ్ తెలిపారు. ప్రస్తుతం 49 శాతంగా ఉన్న వీటి వాటా వచ్చే ఏడాదికి 50 శాతం మించిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# లాకరు.. తాకనైనా తాకరు!


దిల్లీ: లాకర్ అద్దెలను బ్యాంకులు అధికంగా పెంచుతుండటం, బాధ్యతలు-హక్కులను వివరిస్తూ రూపొందించిన లాకర్ ఒప్పందాలను కొత్తగా చేసుకోవాల్సి రావడం, కేవైసీ(మీ ఖాతాదారు గురించి తెలుసుకోండి) వివరాలు మళ్లీ సమర్పించాల్సి వస్తుండటం వల్ల 56 శాతం మంది వినియోగదార్లు బ్యాంకుల్లో తమ లాకర్లను మూసివేసే ఉద్దేశంలో ఉన్నట్లు లోకల్ సర్కిల్స్ సర్వేలో తేలింది. బ్యాంకు లాకర్ రెన్యువల్ చేసుకునేందుకు ఈనెల 31 గడువు తేదీగా నిర్ణయించిన నేపథ్యంలో, లోకల్ సర్కిల్స్ ఈ సర్వే నిర్వహించింది. 218 జిల్లాల్లోని సుమారు 23,000 మంది నుంచి అభిప్రాయాలు సేకరించి, నివేదిక రూపొందించింది. దీని ప్రకారం.. మూడింట ఒక వంతు మందికి పైగా ఖాతాదార్లు బ్యాంకు లాకర్లను సరెండర్ చేశారు. సుమారు 36 శాతం మంది గత మూడేళ్లలో లాకర్లను మూసివేశారు. కేవలం 16 శాతం మంది మాత్రమే లాకర్ సేవల కోసం అధిక ఛార్జీలను చెల్లించడంతో పాటు కేవైసీ నిబంధనలు పాటిస్తున్నారు. వీళ్లు కూడా చిన్న లాకర్లకు మారేందుకు యోచిస్తున్నారని సర్వే తెలిపింది. బ్యాంకులకు ఆర్‌బీఐ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం.. సవరించిన లాకర్ ఒప్పందాలపై సంతకాలు చేసి బ్యాంకు శాఖల్లో 2023 డిసెంబరు 31లోగా ఖాతాదార్లు సమర్పించాల్సి ఉంటుంది. ఈ కొత్త ఒప్పందంలో లాకర్లలో ఉంచే వస్తువులు, దస్త్రాలు తదితర వాటి విషయంలో బ్యాంకుల బాధ్యత, భద్రపరచడాన్ని పునర్‌నిర్వచించారు. ప్రత్యేక హక్కులను, విధులను, లాకర్ అద్దె వివరాలను నిర్దేశించారు. బ్యాంకులను అద్దెకు ఇచ్చే సంస్థలుగా, వినియోగదార్లను అద్దెదార్లుగా వ్యవహరిస్తారు. నిర్లక్ష్యం కారణంగా లాకర్లలో వస్తువులను, దస్త్రాలను పోగొడితే వార్షిక అద్దెపై 100 రెట్ల వరకు పరిహారాన్ని ఖాతాదార్లకు



బ్యాంకులు చెల్లించాల్సి ఉంటుంది. లాకర్లలో ఆభరణాలు, దస్త్రాలు మాత్రమే ఉంచేలా కొత్త నిబంధనలు విధించారు. నిషేధించిన, ప్రమాదకర వస్తువులు ఉంచేందుకు అనుమతి లేదు. లోకల్ సర్కిల్స్ సర్వే ప్రకారం.. కొంత మంది లాకర్ల వినియోగదార్లు నిర్దేశిత గడువులోగా కొత్త ఒప్పందంపై సంతకాలు చేయకపోవచ్చని తెలుస్తోంది. వీరిలో ప్రవాస భారతీయులు ప్రధానంగా ఉండొచ్చు. ఆన్‌లైన్‌లో సంతకాలు చేసేందుకు అవకాశం ఇవ్వాలని వీళ్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే భద్రతపై భరోసా, బాధ్యతల నిర్వచనంలో స్పష్టత ఇచ్చినప్పటికీ లాకర్లకు వార్షిక అద్దెలను గణనీయ స్థాయిలో పెంచడం వల్ల 'లాకర్లను గత మూడేళ్లలో సరెండర్ చేసినట్లు లేదా సమీప భవిష్యత్తులో సరెండర్ చేసే ఉద్దేశంలో ఉన్నట్లు' 56 శాతం మంది పేర్కొన్నారు. సమంజస రీతిలో లాకర్ల అద్దెలు ఉండేలా చూడాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉందనే అభిప్రాయం కూడా వారి నుంచి వ్యక్తం అవుతోంది.

## ట్యాక్స్‌ను ఆదా చేయాలనుకుంటున్నారా?
# ఇదే మంచి ఆప్షన్

అన్ని సాధనాల్లోకి ఈక్విటీలు దీర్ఘకాలంలో మెరుగైన రాబడులు ఇస్తాయని గణాంకాలు చెబుతున్నాయి. ఒకవైపు మెరుగైన రాబడి, మరోవైపు పన్ను ఆదాకు వీలు కల్పించేవి ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ (ఈఎల్ఎస్ఎస్) పథకాలు. సెక్షన్ 80సీ పరిధిలో ఆర్థిక సంవత్సరంలో రూ.1.5 లక్షల పెట్టుబడిపై పన్ను మినహాయింపు ప్రయోజనం పొందాలనుకునే వారు వీటిల్లో ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. దీర్ఘకాలంలో స్థిరమైన రాబడులను వీటి నుంచి ఆశించొచ్చు. ఇందులో పెట్టుబడులకు మూడేళ్ల లాకిన్ పీరియడ్ ఉంటుందని మాత్రం గుర్తుంచుకోవాలి. పన్ను ఆదా కోరుకునే వారు, రిస్క్ తీసుకోగల సామర్థ్యం ఉన్న వారికి ఇవి అనుకూలం. ఈ విభాగంలో టాటా ఇండియా ట్యాక్స్ సేవింగ్స్ పథకం మంచి పనితీరు చూపిస్తోంది. గడిచిన ఏడాది కాలంలో ఈ పథకంలో పెట్టుబడులపై 22 శాతానికి పైగా రాబడులు కనిపిస్తున్నాయి. మూడేళ్ల కాలంలో చూస్తే ఈ పథకంలో సగటు వార్షిక రాబడులు 20.52 శాతంగా ఉన్నాయి. ఐదేళ్ల కాలంలో వార్షిక రాబడులు 16.59 శాతం, ఏడేళ్లలో ఏటా 16.47 శాతం, పదేళ్లలో 17.33 శాతం చొప్పున వార్షిక రాబడులను ఈ పథకం తెచ్చి పెట్టింది. దీర్ఘకాలంలో ఈ పథకం అందించిన రాబడులు ఈఎల్ఎస్ఎస్ విభాగం సగటు కంటే మెరుగ్గా ఉండడం గమనార్హం. ఈ పథకం డైవర్సిఫైడ్ విధానంలో వివిధ రంగాలకు చెందిన స్టాక్స్‌ను ఎంచుకుంటుంది. మార్కెట్ ర్యాలీల్లో లాభాలను స్వీకరిస్తుంటుంది. మార్కెట్లు అస్థిరంగా మారితే సురక్షిత విధానంలోకి మారిపోతుంది. ఈ పథకం నిర్వహణలో ప్రస్తుతం రూ. 3,699 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. ఇందులో 95.56 శాతం మేర




ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేసి, మిగిలిన 4.44 శాతం మేర నగదు నిల్వలను కలిగి ఉంది. ఇక ఈక్విటీల్లోనూ బ్లూచిప్ కంపెనీలకే 67 శాతం కేటాయింపులు చేసింది. మిడ్‌క్యాప్ కంపెనీల్లో 23.42 శాతం, స్మాల్ క్యాప్ కంపెనీల్లో 9.31 శాతం చొప్పున పెట్టుబడులు కలిగి ఉంది. పోర్ట్‌ఫోలియోలో ప్రస్తుతం 54 స్టాక్స్ ఉన్నాయి. బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగ కంపెనీలకు పెద్దపీట వేసింది. 30 శాతం పెట్టుబడులను ఈ రంగాలకు చెందిన కంపెనీల్లో ఇన్వెస్ట్ చేసింది. ఆ తర్వాత టెక్నాలజీ కంపెనీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. 8.63 శాతం ఈ రంగానికి చెందిన కంపెనీల్లో ఇన్వెస్ట్ చేసింది. క్యాపిటల్ గూడ్స్ కంపెనీలకు 8.41 శాతం, ఆటోమొబైల్ కంపెనీలకు 7.62 శాతం, ఇంధన రంగ కంపెనీలకు 7.50 శాతం, హెల్త్‌కేర్ కంపెనీలకు 5.58 శాతం, నిర్మాణ రంగ కంపెనీలకు 5.44 శాతం, సేవల రంగ కంపెనీలకు 4.93 శాతం చొప్పున కేటాయింపులు చేసింది.

## అంతర్ విశ్వవిద్యాలయ వాలీబాల్ క్రీడా
# పోటీలకు గురుకుల విద్యార్థిని మౌనిక

జగిత్యాల :యూనివర్సిటీ స్థాయి క్రీడల్లో భాగంగా శాతవాహన యూనివర్సిటీ వాలీబాల్ క్రీడాకారిణులు నేడు పద్మావతి విశ్వవిద్యాలయం తిరుపతిలో జరిగే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయ మహిళల వాలీబాల్పోటీలకు బయలుదేరారు.నేటి నుండి నాలుగు రోజులు జరిగే ఈ క్రీడల్లో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలకు చెందిన డిగ్రీ మొదటి సంవత్సరంవిద్యార్థిని బూదే మౌనికపాల్గొనుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. గోలి శ్రీలత, ఫిజికల్ డైరెక్టర్ డా. హరీరామ్ లావుడియా ఒక ప్రకటనలో తెలిపారు. మౌనికతో పాటు ఈ కళాశాల నుండి విద్యార్థినులు ఇప్పటికే వివిధ క్రీడల్లో అత్యుత్తమప్రతిభను కనబరుస్తున్నారని, వారిలో దాగి ఉన్న క్రీడానైపుణ్యాన్ని వెలికి తీయడంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కృషి ఎంతో ఉందని ప్రిన్సిపాల్ అన్నారు....ఈ మేరకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కర్నాటి జ్యోతి,బోధన, బోధనేతర, తోటి విద్యార్థినులు మౌనికను అభినందించారు.

# దొంగల బీభత్సం.. ఒకేరోజు మూడు ఇళ్లల్లో చోరీ

బెళుగుప్ప,:మండలంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న రెండు గ్రామాల్లో రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. స్థానికులు, పోలీసుల వివరాలు మేరకు.. మండలంలోని హనిమిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఓబులేశ్ మానిరేవులో డ్రామా ఉండటంతో కుటుంబ సభ్యులతో వెళ్లారు. ఇది గమనించిన దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువా ధ్వంసం చేసి 17 గ్రాముల బంగారు, 2 తులాల వెండి ఎత్తుకెళ్లారు. ఆ పక్కనే ఉన్న ఎర్రిస్వామి ఇంట్లోకి చొరబడి ఆరు గ్రాముల బంగారు, 14 తులాలు వెండిని తస్కరించారు. అదే విధంగా కాలువపల్లిలో మధుసూదన్ ఇంట్లో ప్రవేశించారు. అక్కడ ఏమీ దొరక్కపోవడంతో పక్కనే ఉన్న రాఘవేంద్ర అనే వ్యక్తి ఇంటికి తాళాలు వేసుకుని కుటుంబ సభ్యులతో తిరుపతి తీర్థయాత్రకు వెళ్లారు. దొంగలు ఆ ఇంట్లోకి చొరబడి 8 తులాల 3 గ్రాముల బంగారం, 720 గ్రాముల వెండి



ఆభరణాలు దోచుకెళ్లారని తెలిపారు. దొంగతనం జరిగిన ఇళ్లను సీఐ ప్రవీన్‌కుమార్, ఏఎస్ఐ రామదాసు పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు ఉరవకొండ గ్రామీణ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

# గూగుల్ పిక్సెల్ 7ఎ ఫోన్‌పై భారీ డిస్కౌంట్.. ధర ఫీచర్స్ ఇవే?

కొత్త ఫోను కొనుగోలు చేయాలి అనుకుంటున్నావా కి ఇది చాలా మంచి సమయం అని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రస్తుతం ఫ్లిప్కార్ట్, అమెజాన్ వంటి ఆన్లైన్ స్టోర్లలో మాత్రమే కాకుండా ఆఫ్లైన్ స్టోర్లలో కూడా ఇయర్ ఎండ్, క్రిస్మస్ సేల్స్ నడుస్తున్నాయి. ఇందులో భాగంగానే స్మార్ట్ ఫోన్లు కార్లు బైక్లు ఎలక్ట్రిక్ స్కూటర్ల పై భారీగా తగ్గింపు ధరతో అతి తక్కువ ధరకే అందిస్తున్నాయి. ఇందులో భాగంగానే.. సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్ సొంత బ్రాండ్ పిక్సెల్ 7ఎ ఫోన్ పై భారీ డిస్కౌంట్ అందిస్తోంది. గూగుల్ పిక్సెల్ 7ఎ అనేది బడ్జెట్ ప్రీమియం సెగ్మెంట్ లోని కెమెరాల్లో బెస్ట్ ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ ఇదే.

ఈ స్మార్ట్‌ఫోన్ ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌లో తగ్గింపు ధరతో అందుబాటులో ఉంది. గతంలో కన్నా మెరుగైన డీల్ అందిస్తోంది. ఫ్లిప్‌కార్ట్‌లో వింటర్ ఫెస్ట్ సేల్ సందర్భంగా ఈ స్మార్ట్ ఫోన్ ప్రారంభ ధర రూ. 39,999 ఉండగా రూ. 33,999కి అందుబా టులో ఉంది. వాస్తవానికి, ప్రాథమిక తగ్గింపు మాత్రమే. అయితే, మీరు డీల్‌ను మరింత మెరుగైన డీల్‌తో పొందవచ్చు. తద్వారా మీరు కొన్ని కూపన్‌లు, బ్యాంక్ ఆఫర్‌లను కలిపి ఉంచవచ్చు. ఉదాహరణకు, రూ. 5వేలు బేస్ డిస్కౌంట్ ఉంది. ఈ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేసే ఎవరికైనా వర్తిస్తుంది. మీరు హెచ్‌డీఎఫ్‌సీ డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ ద్వారా రూ. 2వేలు డిస్కౌంట్ పొందే విధంగా




బ్యాంక్ ఆఫర్‌లను పొందవచ్చు. మీరు ఈఎంఐ చెల్లింపులను ఎంచుకుంటే మరో రూ. 500 తగ్గింపు పొందవచ్చు. పిక్సెల్ 7ఎ స్మార్ట్‌ఫోన్ పర్ఫార్మెన్స్, జీరో బ్లోట్‌వేర్, ఆండ్రాయిడ్ ఎక్స్‌పీరియన్స్ కోరుకునే వారికి బెస్ట్ ఫోన్ అని చెప్పవచ్చు. బ్యాటరీ ఆప్టిమైజేషన్, సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పీరియన్స్ కూడా అందిస్తుంది. దీనికి ఐపీ67 వాటర్ రెసిస్టెంట్ రేటింగ్ కూడా ఉంది. గూగుల్ పిక్సెల్ 7ఎ ఫోన్ 6.1-అంగుళాల ఓఎల్ఈడీ డిస్‌ప్లేను కలిగి ఉంది. గూగుల్ యాజమాన్య టెన్సర్ జీ2 చిప్‌సెట్ ద్వారా ఆధారితంగా పనిచేస్తుంది. 2022లో పిక్సెల్ 7 సిరీస్‌కు కూడా పవర్ అందిస్తుంది.

# టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌లో అనుకోని అతిథి..!

స్వదేశంలో అఫ్గానిస్తాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ లో భాగంగా బుధవారం బెంగళూరుతో మూడో మ్యాచ్ ఆడనున్న భారత జట్టు చిన్నస్వామి స్టేడియంలో కసరత్తులు చేస్తోంది. ఈ సందర్భంగా టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌కు అనుకోని అతిథి వచ్చాడు. గాయం కారణంగా సుమారు 13 నెలలుగా క్రికెట్‌కు దూరంగా ఉంటున్న భారత క్రికెట్ జట్టు యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్.. ప్రాక్టీస్ సెషన్‌కు వచ్చి విరాట్ కోహ్లీతో పాటు మిగిలిన భారత క్రికెటర్లతో ముచ్చటించాడు. పంత్‌ను భారత ఆటగాళ్లు కలిసి ఆప్యాయంగా పలకరించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. 2022 డిసెంబర్ 30న ఢిల్లీ నుంచి ఉత్తరాఖండ్ వెళ్తున్న పంత్.. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ఏడాదికాలంగా క్రికెట్‌కు దూరమైన విషయం తెలిసిందే. టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌కు వచ్చిన పంత్.. చిన్నస్వామి స్టేడియంలో విరాట్ కోహ్లీ, రింకూ సింగ్‌లతో కలిసి మాట్లాడుతున్న వీడియోను కోహ్లీ ఫ్యాన్ ఒకరు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. గాయం నుంచి పూర్తిస్థాయిలో కోలుకున్న పంత్.. ఇప్పుడిప్పుడే ఫిట్‌నెస్‌ను నిరూపించుకునే పనిలో ఉన్నాడు. పంత్ కొన్నాళ్లుగా బెంగళూరులోనే ఉన్న నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ)లో రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఉంటున్న విషయం విదితమే. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ మొదలయ్యేనాటికల్లా పంత్ పూర్తిస్థాయిలో కోలుకుని క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నాడు.



ఆ దిశగానే అతడి ట్రైనింగ్ కొనసాగుతోంది. ఇక భారత్ - అఫ్గాన్ సిరీస్ విషయానికొస్తే ఇరు జట్ల మధ్య మొహాలీ, ఇండోర్ వేదికగా ముగిసిన మ్యాచ్‌లలో టీమిండియా ఘన విజయాలు సాధించింది. రెండు మ్యాచ్‌లలోనూ ఛేదన చేసిన భారత్.. అఫ్గాన్ నిర్దేశించిన లక్ష్యాలను అలవోకగా సాధించింది. బ్యాటింగ్‌కు అనుకూలించే చిన్నస్వామి పిచ్ (బెంగళూరు)పైనా ఇదే జోరును కొనసాగించి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలని భావిస్తోంది. ఈ ఏడాది జూన్‌లో వెస్టిండీస్ / అమెరికా వేదికగా జరగాల్సి ఉన్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్‌కు ముందు భారత్ ఆడబోయే ఆఖరి టీ20 ఇదే కావడం గమనార్హం. ఇదివరకే సిరీస్ గెలిచిన నేపథ్యంలో ఆఖరి మ్యాచ్‌లో భారత జట్టులో పలు మార్పులు జరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

## వరల్డ్ కప్ ట్రోఫీతో కెప్టెన్లు..

# తొలి సమరం ఈ జట్ల మధ్యే

ప్రతిష్ఠాత్మక అండర్ -19 వరల్డ్ కప్ టోర్నీకి కౌంట్‌డౌన్ మొదలైంది. మరో మూడు రోజుల్లో దక్షిణాఫ్రికా వేదికగా మెగా ఈవెంట్ షురూ కానుంది. దాంతో, కెప్టెన్స్ డేలో భాగంగా 16 జట్ల సారథులు మంగళవారం ట్రోఫీతో ఫొటో దిగారు. ఆ ఫొటోను ఐసీసీ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. అండర్ -19 ప్రపంచ కప్ తొలి పోరులో ఆతిథ్య సఫారీ జట్టు వెస్టిండీస్‌ను ఢీ కొట్టనుంది. మరోవైపు భారత జట్టు డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనుంది. ఉదయ్ సహరన్ నేతృత్వంలోని టీమిండియా జనవరి 20న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. అండర్ 19 వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొంటున్న 16 జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ ఏలో భారత్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, అమెరికా ఉన్నాయి. ఇక గ్రూప్ బిలో ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, స్కాట్లాండ్.. గ్రూప్ సిలో ఆస్ట్రేలియా, శ్రీలంక, నమీబియా, జింబాబ్వే.. గ్రూప్ డిలో అఫ్గనిస్థాన్, పాకిస్థాన్, న్యూజిలాండ్, నేపాల్ ఉన్నాయి. షెడ్యూల్ ప్రకారం అండర్ 19 వరల్డ్ కప్ శ్రీలంకలో జరగాలి. కానీ,



లంక క్రికెట్ బోర్డును రద్దు చేసిన ఐసీసీ టోర్నీని దక్షిణాఫ్రికాకు మార్చేసింది. ఈ సారి మెగా టోర్నీ నియమాల్లో ఐసీసీ కొన్ని మార్పులు చేసింది. గ్రూప్ దశలో ఎక్కువ విజయాలు సాధించిన జట్లు సూపర్ సిక్స్ స్టేజ్‌కు అర్హత సాధిస్తాయి. అనంతరం సెమీస్ బెర్తు కోసం రెండు గ్రూప్‌ల్లోని ఆరు జట్లు పోటీపడతాయి.

# టీ20 వరల్డ్ కప్‌లో జడ్డూ వద్దు.. ఎందుకంటే..?

సొంతగడ్డపై వన్డే వరల్డ్ కప్‌ను చేజార్చుకున్న భారత జట్టు మరో ఐసీసీ ట్రోఫీ లక్ష్యంగా సిద్ధమవుతోంది. అఫ్గనిస్థాన్ తో పొట్టి సిరీస్‌తో టీ20 ప్రపంచ కప్ సన్నాహకాలు ప్రారంభించిన టీమిండియా అన్ని విభాగాలపై దృష్టి పెట్టింది.

దాంతో, ప్రపంచకప్ స్క్వాడ్‌లో ఎవరెవరు ఉంటారు? అనే చర్చలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో భారత మాజీ వికెట్ కీపర్ పార్థీవ్ పటేల్ షాకింగ్ కామెంట్స్ చేశాడు.

మెగా టోర్నీలో స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా బదులు అక్షర్ పటేల్ ను ఆడించాలని సూచించాడు. 'అక్షర్ పటేల్ కచ్చితత్వంతో బంతులు వేస్తాడు. అతడి ఓవర్లో భారీ షాట్లు ఆడాలంటే అతడి కాళ్లను గమనించాలి. కానీ అది కూడా అసాధ్యమే. ఎందుకంటే.. అక్షర్ వేగంగా బంతులు వేస్తాడు. పవర్ ప్లే, మిడిల్ ఓవర్లలో అతడు చక్కగా బౌలింగ్ చేయగలడు' అని పార్థీవ్ జియో సినిమాతో అన్నాడు. అంతేకాదు జడేజా కంటే అక్షర్ ఏవిధంగా బెటర్ అనేదానిపై కూడా ఈ మాజీ క్రికెటర్ మాట్లాడాడు.

'జడేజా కంటే అక్షర్ జట్టుకు బ్యాలెన్స్ తెస్తాడు. అతడు పవర్ ప్లేలో చక్కగా బౌలింగ్ చేస్తాడు. అందుకనే అతడు టీ20ల్లో బెటర్ క్రికెటర్. అందుకనే నా చాయిస్ అక్షర్' అని పార్థీవ్ చెప్పుకొచ్చాడు. ఆసియా కప్‌లో గాయపడిన అక్షర్.. వరల్డ్ కప్ అనంతరం జట్టులోకి వచ్చాడు.



తాజాగా అఫ్గనిస్థాన్‌తో ఇండోర్ జరిగిన రెండో టీ20లో అక్షర్ అదరగొట్టాడు. 4 ఓవర్లలో 17 పరుగులు మాత్రమే ఇచ్చాడు. ప్రమాదకరమైన గుల్బదిన్, ఇబ్రహీం జర్దాన్ వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. అయితే.. జడేజా ఐదు వికెట్లతో టాప్‌లో ఉన్నాడు. దాంతో, అనుభవజ్ఞుడైన జడ్డూకే వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కే అవకాశం ఉందని విశ్లేషకుల అభిప్రాయపడుతున్నారు. వెస్టిండీస్, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న టీ20 వరల్డ్ కప్ జూన్ 1న మొదలవ్వనుంది. ఈసారి పపువా న్యూగినియా, నమీబియా వంటి జట్లు టైటిల్ కోసం పోటీపడుతున్నాయి.

# అల్కరాజ్ అదుర్స్.. జ్వెరెవ్ జోరు..

## రెండో రౌండ్‌కు స్టార్ ప్లేయర్లు

2024: ఆస్ట్రేలియా ఓపెన్ మూడో రోజు స్టార్ టెన్నిస్ ప్లేయర్లు తొలి విఘ్నాన్ని దాటేశారు. పురుషుల సింగిల్స్ సంచలనం, టాప్ సీడ్ అల్కరాజ్ (స్పెయిన్) తో పాటు అలెగ్జాండెర్ జ్వెరెవ్ (జర్మన్), కాస్పర్ రూడ్ (నార్వే) లు రెండో రౌండ్‌కు దూసుకెళ్లారు.

మహిళల సింగిల్స్‌లో ఎమ్మా రడుకాను (బ్రిటన్), ఇగా స్వియాటెక్ (పోలండ్), ఎలెనా రిబాకినా (కజకిస్తాన్) లు విజయాలతో రెండో రౌండ్‌కు అర్హత సాధించారు.

మంగళవారం రాడ్ లీవర్ ఎరీనా (మెల్‌బోర్న్) వేదికగా ముగిసిన మ్యాచ్‌లో అల్కరాజ్.. 7-6 (7-5), 6-1, 6-2 తేడాతో రిచర్డ్ గాస్కెట్ (ఫ్రాన్స్)ను ఓడించాడు. గంటా 12 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌లో కాస్త ప్రతిఘటన ఎదుర్కున్నా తర్వాత రెండు సెట్లలో అలవోకగా నెగ్గాడు. మార్గరెట్ కోర్టు ఎరీనాలో ముగిసిన తొలి రౌండ్ మ్యాచ్‌లో ఆరో సీడ్ జ్వెరెవ్.. 4-6, 6-3, 7-6 (7-3), 6-3 తేడాతో జర్మనీకే చెందిన డి.కోఫర్‌ను చిత్తు చేశాడు. మూడు సార్లు గ్రాండ్ స్లామ్ విన్నర్, నార్వే ప్లేయర్ కాస్పర్ రూడ్.. 6-1, 6-3, 6-1 తేడాతో అల్బర్ట్ రామోస్ (స్పెయిన్)ను మట్టికరిపించాడు. మహిళల సింగిల్స్‌లో పోలండ్ బామ ఇగా స్వియాటెక్.. 7-6 (7-



2), 6-2 తేడాతో 2020 ఆస్ట్రేలియా ఓపెన్ ఛాంపియన్ సోఫియా కెనిన్ (అమెరికా)పై గెలిచింది. షో కోర్టు వేదికగా ముగిసిన పోరులో రడుకాను 6-3, 6-2 తేడాతో రోజర్స్ (అమెరికా)పై అలవోక విజయం సాధించింది. గతేడాది ఆస్ట్రేలియా ఓపెన్ రన్నరప్ రిబాకినా.. 7-6 (8-6), 6-4 తేడాతో చెక్ రిపబ్లిక్ ప్లేయర్ కరోలినా ప్లిస్కోవాను ఓడించి రెండో రౌండ్ సొంతం చేసుకుంది. నేటితో ఆస్ట్రేలియా ఓపెన్‌లో తొలి రౌండ్ పోటీలు ముగిశాయి. బుధవారం నుంచి రెండో రౌండ్ పోటీలు మొదలుకానున్నాయి.

# దూబె, జైస్వాల్‌కు ప్రమోషన్..?

ఏడాదికాలంగా భారత క్రికెట్‌లో అంచనాలకు మించి రాణిస్తున్న యువ క్రికెటర్లు యశస్వి జైస్వాల్, శివమ్ దూబేలకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) గుడ్ న్యూస్ చెప్పనుందా..?

అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. గతేడాది ఐపీఎల్‌తో పాటు భారత జాతీయ జట్టు తరఫున ఆడుతూ నిలకడగా రాణించిన ఈ ఇద్దరికీ ఈ ఏడాది నుంచి బీసీసీఐ వార్షిక కాంట్రాక్టులు ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే విడుదల కాబోతున్న సెంట్రల్ కాంట్రాక్టుల లిస్ట్‌లో ఈ ఇద్దరి పేరు చేర్చినట్టు బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.

జైస్వాల్ గతేడాది వెస్టిండీస్‌తో జులైలో ముగిసిన టూర్‌లో మూడు ఫార్మాట్లలోనూ ఎంట్రీ ఇచ్చాడు. అప్పట్నుంచి అతడు భారత్ ఆడుతున్న టీ20, టెస్టు జట్టులో రెగ్యులర్ ప్లేయర్‌గా మారిపోయాడు. ముఖ్యంగా టీ20లలో అతడు భారత భవిష్యత్ స్టార్‌గా ఎదుగుతున్నాడు. స్వదేశంలో అఫ్గాన్‌తో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఆడలేకపోయిన అతడు.. రెండో మ్యాచ్‌లో బరిలోకి దిగి వీరవిహారం చేశాడు. 34 బంతుల్లోనే 68 పరుగులుచేసిన జైస్వాల్.. భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు.

ఇక దూబే విషయానికొస్తే 2019లోనే ఎంట్రీ ఇచ్చిన అతడు.. ఆశించిన స్థాయిలో ఆకట్టుకోవడంలో విఫలమయ్యాడు. కానీ గత రెండు సీజన్లుగా ఐపీఎల్‌లో హిట్టర్‌గా నిలకడగా రాణిస్తున్న అతడు గతేడాది టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చాడు. అఫ్గాన్‌తో సిరీస్‌లో



అతడు ఆల్‌రౌండర్‌గా సమర్థవంతమైన పాత్రను పోషిస్తున్నాడు. రెండు మ్యాచ్‌లలోనూ రెండు అర్ధ సెంచరీలు చేసిన దూబే.. బౌలర్‌గా కూడా రెండు వికెట్లు పడగొట్టాడు. హార్దిక్ పాండ్యా బ్యాకప్‌గా ఉన్న అతడు.. యూఎస్ఎలో వచ్చే ఏడాది జరగాల్సి ఉన్న టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌కు కీలకంగా మారతాడని భారత క్రికెట్ మాజీలు అభిప్రాయపడుతున్నారు. బీసీసీఐ కాంట్రాక్టులు నాలుగు గ్రేడ్‌లుగా ఉంటాయన్న విషయం తెలిసిందే. A+, A, B, C కేటగిరీలుగా ఉన్న కాంట్రాక్టులలో ఏం గ్రేడ్ ఆటగాళ్లు యేటా రూ. 7 కోట్లు పొందుతారు. ఏ, బీ, సీ గ్రేడ్ ఆటగాళ్లకు వరుసగా రూ. 5 కోట్లు, రూ. 3 కోట్లు, కోటి రూపాయల వార్షిక వేతనం లభిస్తుంది. మరి ఈ నాలుగు గ్రేడ్స్‌లో జైస్వాల్, దూబెలకు ఏ గ్రేడ్‌లో ఛాన్స్ దక్కేనో..!

# చార్ సౌ కొట్టిన చతుర్వేదిపై ప్రశంసల వెల్లువ

ఒకే ఇన్నింగ్స్‌లో 404 పరుగులు చేసిన కర్నాటక యువ సంచలనం ప్రకర్ చతుర్వేదిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఆదివారం శివమొగ్గ (కర్నాటక) వేదికగా కర్నాటక - మహారాష్ట్ర మధ్య (అండర్ - 19) ముగిసిన కూచ్‌బెహర్ ట్రోఫీ ఫైనల్‌లో అతడు.. 638 బంతుల్లో 46 బౌండరీలు, మూడు సిక్సర్ల సాయంతో 404 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ప్రకర్ వీరవిహారంతో కర్నాటక తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా 890-8 పరుగుల భారీ స్కోరు చేసింది. తాజాగా ప్రకర్‌పై కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, టీమిండియా మాజీ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్‌లు ప్రశంసల వర్షం కురిపించారు. కర్నాటక సీఎం తన ఎక్స్ (ట్విటర్) ఖాతా వేదికగా స్పందిస్తూ '79 ఏండ్లలో తొలిసారిగా కూచ్‌బెహర్ ట్రోఫీని గెలిచిన కర్నాటక అండర్ - 19 క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు. ఈ విజయంతో సంక్రాంతికి మరింత ఆనందాన్ని తెచ్చినట్టైంది. ఓపెనింగ్ బ్యాటర్ ప్రకర్ చతుర్వేది సాధించిన 404 పరుగులు అనేది మాములు విషయం కాదు. అది మనకు గర్వకారణం. కర్నాటక జట్టు 890 పరుగులు చేసి కొత్త మైలురాయిని సృష్టించింది. ఈ ప్లేయర్లు రాబోయే రోజుల్లో అంతర్జాతీయ క్రికెట్‌లో మరిన్ని




ఘనతలు సాధిస్తారని ఆశిస్తున్నా..' అని ట్వీట్ చేశారు. యువరాజ్ సింగ్ కూడా ట్విటర్‌లో స్పందిస్తూ.. 'చాలా ఆనందంగా ఉంది. రికార్డులు అంటేనే బ్రేక్ అవడానికి ఉంటాయి. భారత క్రికెట్ భవిష్యత్ భద్రంగా ఉందని అనిపిస్తుంది..' అని ట్వీట్ చేశాడు. కూచ్‌బెహర్ ట్రోఫీ ఫైనల్‌లో గతంలో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డు యువరాజ్ (358) పేరిట ఉండేది.

# రంజీలలో విధు వినోద్ చోప్రా కొడుకు సూపర్

## ఫామ్.. వరుసగా రెండో సెంచరీ

బాలీవుడ్‌లో ప్రముఖ దర్శక నిర్మాతగా ఉన్న విధు వినోద్ చోప్రా కొడుకు అగ్ని చోప్రా క్రికెట్‌లో దుమ్మురేపుతున్నాడు. రంజీ ట్రోఫీలో భాగంగా మిజోరం తరఫున ఆడుతున్న ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్.. వరుసగా రెండు సెంచరీలు చేశాడు. ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో సిక్కింతో తొలి మ్యాచ్‌లో 258 (166, 92) పరుగులు చేసిన అతడు..



నాగాలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా శతకంతో మెరిశాడు. మిజోరం తొలి ఇన్నింగ్స్‌లో భాగంగా నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన చోప్రా.. 150 బంతుల్లో 21 బౌండరీలు, 3 భారీ సిక్సర్ల సాయంతో 164 పరుగులు చేశాడు. 1998లో అమెరికాలోని మిచిగాన్‌లో జన్మించిన అగ్ని చోప్రా.. అక్కడే క్రికెట్‌లో ఓనమాలు దిద్దాడు. అండర్ - 19 స్థాయిలో ముంబై తరఫున ఆడిన అతడు.. ఇటీవలే రంజీలలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ముంబై క్రికెట్‌లో ఉన్న పోటీ కారణంగా అగ్ని ప్రస్తుతం రంజీ సీజన్‌లో మిజోరం టీమ్‌కు ఆడుతున్నాడు. గతేడాది జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో మిజోరం టీమ్‌కు అరంగేట్రం చేసిన అతడు.. రంజీలలో మాత్రం ఇరగదీస్తున్నాడు. ఇదే జోరు కొనసాగిస్తే అతడు టీమిండియా సెలక్టర్ల దృష్టిలో పడే అవకాశాలు లేకపోలేదు. మున్నాబాయ్ సిరీస్‌తో పాటు పీకే, త్రీ ఇడియట్స్, సంజూ వంటి బ్లాక్ బస్టర్ సినిమాలను నిర్మించిన విధు వినోద్ చోప్రా గతేడాది 12th ఫెయిల్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్నాడు. థియేటర్లలో సంచలన విజయాన్ని అందుకున్న ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీలో కూడా అదరగొడుతోంది.

## రెండో రౌండ్‌కు స్వియాటెక్

మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న ఆస్ట్రేలియా ఓపెన్‌లో పోలండ్ బామ, టాప్ సీడ్ ఇగా స్వియాటెక్ రెండో రౌండ్‌కు చేరుకుంది. మంగళవారం రాడ్ లీవర్ ఎరీనా వేదికగా ముగిసిన మహిళల సింగిల్స్‌లో స్వియాటెక్.. 7-6 (7-2), 6-2 తేడాతో 2020 ఆస్ట్రేలియా ఓపెన్ ఛాంపియన్ సోఫియా కెనిన్ (అమెరికా)పై గెలిచింది. తొలి రౌండ్ గండాన్ని దాటిన స్వియాటెక్.. రెండో రౌండ్‌లో కూడా బలమైన ప్రత్యర్థినే ఎదుర్కోనుంది. 2022 ఆస్ట్రేలియా ఓపెన్ రన్నరప్ డానియల్ కొలిన్స్‌తో తలపడనుంది. ఇప్పటివరకూ నాలుగు గ్రాండ్ స్లామ్స్ (మూడు ఫ్రెంచ్ ఓపెన్, ఒకటి యూఎస్ ఓపెన్) గెలిచిన స్వియాటెక్.. ఇంత వరకూ ఆస్ట్రేలియా ఓపెన్‌లో నెగ్గలేదు. 2022లో ఆమె సెమీస్ వరకు చేరడమే ఇప్పటి వరకూ అత్యుత్తమ ప్రదర్శన. గతేడాది నాలుగు గ్రాండ్‌స్లామ్స్ లో ఆమె పేలవ ప్రదర్శన కొనసాగింది. వింబుల్డన్‌లో క్వార్టర్ ఫైనల్ వరకే చేరుకోగలిగింది. ఈ ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ నెగ్గాలనే లక్ష్యంతో స్వియాటెక్ బరిలోకి దిగింది. అనుకున్నట్టుగానే తొలి రౌండ్‌లో గెలిచిన స్వియాటెక్.. రెండో రౌండ్‌లో మాత్రం కఠిన ప్రత్యర్థితో తలపడనుంది.


# భారత టెన్నిస్ బాగుపడాలంటే.!

## నాగల్ అభిప్రాయమిదే..

ఆస్ట్రేలియా ఓపెన్ - 2024లో తొలి రౌండ్ విఘ్నాన్ని విజయవంతంగా దాటి రెండో రౌండ్‌కు చేరిన సుమిత్ నాగల్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి.

సోమవారం మెల్‌బోర్న్ వేదికగా ముగిసిన పురుషుల తొలి రౌండ్‌లో నాగల్.. 6-4, 6-2, 7-6తో కజకిస్తాన్‌కు చెందిన 31వ ర్యాంకర్ అలగ్జాండర్ బబ్లిక్‌పై విజయం సాధించాడు. తద్వారా సుమారు మూడు దశాబ్దాల తర్వాత సీడెడ్ ప్లేయర్‌ను ఓడించిన తొలి భారత టెన్నిస్ క్రీడాకారుడిగా నాగల్ రికార్డులకెక్కాడు. అయితే మ్యాచ్‌లో గెలిచిన తర్వాత నాగల్.. భారత టెన్నిస్ స్థితిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

మ్యాచ్ ముగిశాక నాగల్‌ను యాంకర్ నుంచి 'భారత టెన్నిస్‌కు మీరు ఏం చేయాలనుకుంటున్నారు..?' అన్న ప్రశ్న ఎదురైంది. దీనికి అతడు జవాబిస్తూ 'మీరు చూస్తే భారత్ నుంచి గతంలో గ్రాండ్‌స్లామ్స్ ఆడిన సింగిల్స్ ప్లేయర్లు చాలా మంది ఉండేవాళ్లు.. కానీ గడిచిన కొన్నాళ్లుగా మేం అది మిస్ అవుతున్నాం. రాబోయే రోజుల్లో దానిని మార్చాలనే లక్ష్యంతో నేను ఇక్కడ ఉన్నా. నా విజయాల ద్వారా కొంత ప్రభావాన్నైనా చూపాలని అనుకుంటున్నా. తద్వారా సింగిల్స్ ఆడేందుకు ఆటగాళ్లు ఆసక్తిచూపుతారు..' అని అన్నాడు. 'మీరన్నట్టుగా ఇండియన్ టెన్నిస్ నుంచి సింగిల్స్ ప్లేయర్లు ఎక్కువమంది రావాలంటే సిస్టమ్‌లో ఏ మార్పులు రావాల్సిన



అవసరముంది..?' అన్న ప్రశ్నకు నాగల్ బదులిస్తూ.. 'చాలా ఉన్నాయి. అన్నింటికంటే ముందు దేశంలో టెన్నిస్ టోర్నమెంట్‌లను పెంచాలి. కోచ్‌లను తీసుకొచ్చి ఆటగాళ్లకు మెరుగైన వసతులు కల్పించాలి.

అందుకు సరైన వ్యవస్థ ఉండాలి. భారత్‌లో చాలామంది టెన్నిస్ ప్లేయర్లు దేశం నుంచి వలసవెళ్లి వేరే దేశాల తరఫున ఎందుకు ఆడాలని కోరుకుంటున్నారు..? దీనిని మనం కచ్చితంగా ప్రశ్నించుకోవాలి. దీని గురించి మనం రోజంతా మాట్లాడుకోవచ్చు. ఒక్క ముక్కలో చెప్పాలంటే ముందు వ్యవస్థలో (టెన్నిస్ సిస్టమ్) మార్పులు రావాలి' అని తెలిపాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**